APTEL/RNI/2025/65981

# పొలిటికల్ పవర్

సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక

Cell : 7780443591, www.politicalpower.in,
e-mail : politicalpower2021@gmail.com

POLITICAL NEWS9 (PN9TV)
NVR tv
ప్రతి మాట జనం కోసం
NAMA BORADCASTING PVT. LTD.

సంపుటి : 5 సంచిక : 64 | శుక్రవారం 27-3-2026 | ఎడిటర్ : నామ వినోద్ | పేజీలు : 12 | వెల : 2-00




## నేడు రాష్ట్రాల సీఎంలతో

# ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

### పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాలకు వివరించే ఛాన్స్



(పొలిటికల్ పవర్)

న్యూఢిల్లీ, మార్చి 26 : పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి

11 లో

## గత ప్రభుత్వం

# బకాయిలు కడుతున్నాం

- ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు
- ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం
- విద్య,వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం
- సిఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు
- అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి



(పొలిటికల్ పవర్)

హైదరాబాద్, మార్చి 26 : గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసుపత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్

11 లో

## భద్రాచలం అభివృద్ధికి

# మొత్తం రూ.586 కోట్ల నిధులు

- మొదటి దశలో రూ.351 కోట్లతో పనులు ప్రారంభం
- నేడు కళ్యాణోత్సవానికి హాజరవుతున్న సిఎం రేవంత్
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



(పొలిటికల్ పవర్)

భద్రాచలం,మార్చి26 : శ్రీ రాముడు నడయాడిన భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొదటి దశలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు తెలంగాణ సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మొత్తం రూ.586 కోట్లతో రామాలయంతో పాటు భద్రాచలం పట్టణాభివృద్ధిని మూడు దశల్లో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని మిథిలా కళ్యాణ మండపం వేదికగా స్వామివారి కళ్యాణం జరుగుతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..

11 లో



## జీవన్ రెడ్డి పార్టీని

# వీడడం బాధాకరం

- లోక్‌భవన్‌లో మహాస్టమి వేడుకలు
- శక్తి స్వరూపిణి అమ్మవారి పూజ
- పూజలో పాల్గొన్న గవర్నర్ దంపతులు

(పొలిటికల్ పవర్)

హైదరాబాద్,మార్చి26 : శ్రీరామ నవమిని పురస్కరించుకుని చైత్ర నవరాత్రి మహాష్టమి వేడుకలు దివ్యశక్తి ఆరాధనకు ప్రతీక అని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. గురువారం లోక్ భవన్ అధ్వర్యంలో తెలంగాణలో తొలిసారిగా సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో చైత్ర నవరాత్రి మహాష్టమి ఫలహార వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తన సతీమణి జానకి శుక్లా తో కలిసి జ్యోతి ప్రజ్వలన

11 లో

## బస్సు ప్రమాద ఘటనపై

# రేవంత్ దిగ్భ్రాంతి

- మృతులు కుటుంబాలకు సంతాపం..
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ దిగ్భ్రాంతి

(పొలిటికల్ పవర్)




హైదరాబాద్,మార్చి26 : మార్కాపురం జిల్లా రాయవరం రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనలో 13 మంది మృతిచెందడం, 20 మందికి తీవ్రగాయాలు కావడంపై సీఎం రేవంత్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి ట్వీట్ చేశారు. నిర్మల్ నుంచి నెల్లూరు వైపు బస్సు వెళుతున్న నేపథ్యంలో మృతిచెందిన, గాయపడిన వారి వివరాలను తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. ఏపీ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించాలని ఆజ్ఞాపించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి

11 లో

# ఆరోగ్యశ్రీపై అబద్దాలు చెప్పే ప్రయత్నం

- మైక్ కట్ చేయడం ద్వారా నిజాలు దాచారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

(పొలిటికల్ పవర్)



హైదరాబాద్, మార్చి26 : రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేందుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడు తోందన్నారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.32 కోట్లు ఖర్చయ్యేవి. 2023 నాటికి ఇది రూ.68 కోట్లకు చేరుకుంది. కానీ.. ప్రభుత్వం రూ.89 కోట్లు ఖర్చు

11 లో

# బాలకృష్ణకు అరుదైన గౌరవం

- జీవిత సాఫల్య పురస్కారం అందచేత

(పొలిటికల్ పవర్)



న్యూఢిల్లీ, మార్చి 26 : నందమూరి బాలకృష్ణ కెరీర్లో ఆయనకు మరో అరుదైన గౌరవం వచ్చి చేరింది. న్యూఢిల్లీలోని భరత్ మండపంలో అట్టహాసంగా జరిగిన అంతర్జాతీయ ఢిల్లీ చలనచిత్రోత్సవం 2026 వేడుకల్లో బాలకృష్ణను 'భైరవ-రుద్ర' జీవిత సాఫల్య పురస్కారం'తో ఘనంగా సత్కరించారు. సినిమా రంగంలో యాభై ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న బాలకృష్ణ

11 లో

## దావోస్ పర్యటనలో

# రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు

### విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన శ్రీధర్ బాబు

(పొలిటికల్ పవర్)



హైదరాబాద్,మార్చి26 : దావోస్ పెట్టుబడులు, ఎంవోయూలపై శాసనసభలో విపక్ష సభ్యులు చేసిన విమర్శలను మంత్రి శ్రీధర్‌బాబు తిప్పికొట్టారు. దావోస్ పర్యటనల్లో తెలంగాణకు రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. పెట్టుబడిదారులతో ప్రభుత్వం 44 ఎంవోయూలు కుదుర్చుకుందని వెల్లడించారు. ఈ ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. దావోస్ పర్యటనల్లో 44 ఎంవోయూలు ప్రభుత్వం కుదుర్చుకుందని మంత్రి శ్రీధర్ బాబు

11 లో

# చిన్నారులకు నాణ్యమైన విద్య.. పోషకాహారం

- ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్‌తో రేవంత్ రెడ్డి

(పొలిటికల్ పవర్)

హైదరాబాద్,మార్చి26 : రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, పోషకాహారం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

11 లో



# సిఎం రేవంత్ శ్రీరామనవమి శుభాకాంక్షలు

(పొలిటికల్ పవర్)

హైదరాబాద్,మార్చి26 : రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి సీతారాముల ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. భద్రాద్రి రామాలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్ సిద్ధం చేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.351 కోట్లు కేటాయించామన్నారు. భద్రాద్రి శ్రీరాముని క్షేత్ర ప్రాధాన్యం దేశమంతటికీ చాటేలా ఘనంగా నవమి వేడుకలు జరుపుకోవాలన్నారు. భక్తులకు అసౌకర్యం తలెత్తకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ పెరగాలి

- ఇక్కడ పరిశ్రమలు ఉన్నవారు ఇక్కడే వెచ్చించేలా చూడాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం



(పొలిటికల్ పవర్)

హైదరాబాద్‌మార్చి26 : తెలంగాణలో కంపెనీలు,పరిశ్రమలు ఏర్పాటు చేసి

11 లో

# అన్నలూ.. క్షమించండి



27/03/2026 పొలిటికల్ పవర్ తెలుగు దినపత్రిక పిఎన్9 టీవీ తెలుగు న్యూస్ ఎడిటర్ విశ్లేషణాత్మక కథనం.

మేం ఆపదలో ఉన్నప్పుడు
అరాచకం రాజ్యమేలినప్పుడు
దౌర్జన్యాలు పెచ్చుమీరినప్పుడు
అక్కా, అమ్మ, ఆలిపై
అత్యాచారాలు జరిగినప్పుడు
మీ శరణుజొచ్చాం

దొరల పీచమనిచినప్పుడు
అరాచకాలకు చరమగీతం పాడినప్పుడు
మాపై ఈగ వాలనివ్వనప్పుడు
మాకు రక్షణ కోటగా నిలిచినప్పుడు
దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకై వెలిసిన
దేవుళ్లలా కొలిచాం

అన్నలూ.. క్షమించండి
కసికెడు భూమి లేక
వెట్టిలో మగ్గినప్పుడు
బుక్కెడు బువ్వలేక
ఆకలికి అలమటించినప్పుడు
అన్నమో రామచంద్రా అని
మిమ్మల్ని వేడుకున్నాం

కరువు దాడులు జేసి
కడుపు నింపినప్పుడు
దున్నే వాడిదే భూమి అని
పంచినప్పుడు
మీరే దిక్కని నమ్మాం

అసమానతలు రూపు మాపినప్పుడు
అంటరానితనం దూరం చేసినప్పుడు
చదువు చెప్పినప్పుడు
చైతన్యం నింపినప్పుడు
పోరు నేర్పినప్పుడు
పోరాట యోధులని ఆరాదించాం

అన్నలూ క్షమించండి
మీ అవసరం ఏనాడో తీరిపోయింది
మిమల్ని అడ్డు పెట్టుకుని
కనీస అవసరాలు
ఎప్పుడో తీర్చుకున్నాం
ఇప్పుడు సౌఖ్యాలకు అలవాటు పడ్డాం

బజారులో చిందేసి
బార్‌లో బీరు వేసి
బావర్చీలో బిర్యానీ తిని
బే ఫికర్‌గా
ఇంటికి చేరే
బిందాస్ బతుకులు మావి

మీ ఉసురు తీస్తుంటే
ఏమీ ఎరగనట్లు
ఏదీ జరగనట్లు
ఛానెళ్లు మార్చే
'మాములు' మనుషులం

బిగ్ బాస్ ముచ్చట్లలో మునిగి
సెలబ్రిటీల ఏఫైర్లపై
హాట్ హాట్ చర్చలు చేసి
సమాజ మార్పుకై సాగే
మహా మనుషులం

అన్నలూ.. క్షమించండి
మీరు చచ్చారో
బతికారో మాకెందుకు
చస్తున్నారో
చంపబడుతున్నారో మాకెందుకు
వేల మంది చస్తే మాకేం
లక్షల మంది అసువులు బాస్తే మాకేం
మేం నిఖార్సైన స్వార్థపరులం
అది గుర్తించకపోవడం మీ దౌర్భాగ్యం

నిస్వార్థ
నిజాయితీపరులైన నాయకులతో
మాకిప్పుడు పని లేదు
సమాజ శ్రేయస్సు
సమసమాజం అంటే
అస్సలు గిట్టదు

జనం తరుపున
జనం కోసం
ఉద్యమాలు చేసే
కమ్యూనిస్టులనే
పాతరేసినోళ్లం
ఒకటీ అరా సీటు కూడా ఇవ్వనోళ్లం

ఆ భగత్‌సింగ్ వచ్చినా
సాక్షాత్తు భగవంతుడే దిగి వచ్చినా
బండకేసి కొట్టి
బాడా బడా దొంగలకు
సద్ది కట్టే సద్బుద్ధి కల్గినవాళ్లం

కక్కే దాకా కిక్కు ఎక్కించగలవా
కాసులతో ఖీసా
కానుకలతో ఇళ్లు నింపగలవా
ఇదే మా లెక్క

అన్నలూ.. క్షమించండి
మీ ప్రాణ త్యాగాలతో
మాకేం పని
మీ పోరాటాలు ఎవరి కోసమో
మాకెందుకు

అడవిలో ఉండి చేసేదేమీ లేదు
తుపాకీ గొట్టంతో పొగ తప్ప ఏమీ రాదు
జనం బాట పట్టండి
ఇక్కడికొచ్చి ఉద్యమం అనేరు
జనం.. జనం.. అంటూ తిరిగేరు
మీ కిడ్నీలు కూడా ఇడ్లీల్లా అమ్మేస్తారు
మీ అవయవాలన్నీ అంగట్లో పెట్టి
గంపగుత్తుగా బేరం చేస్తారు
బీ కేర్ ఫుల్

(ఇప్పుడు అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకం ఆనాడు అన్నలుఏమావోయిస్టులు, కమ్యూనిస్టుల కారణంగానే వచ్చాయి. రాజ్యం సంక్షేమం వైపు మళ్లిందే వారి వల్ల. ఆనాడు అన్నల ఏలుబడిలో సమాజానికి జరిగిన మంచి అంతా ఇంతా కాదు. మారిన పరిస్థితుల రీత్యా జనం పూర్తిగా మారిపోయారు. వరుసగా ఎన్‌కౌంటర్లు జరుగుతున్నా.. కనీస చలనం లేదు. అలాంటప్పుడు వారు చేస్తున్న త్యాగం వృథా. సాయుధ పోరాటం అర్థం లేనిది.)




## విజయవాడ రైల్వే స్టేషన్‌లో భారీగా గంజాయి సీజ్... 8 మంది అరెస్టు


పొలిటికల్ పవర్ తెలుగు దినపత్రిక పిఎన్9 టీవీ తెలుగు న్యూస్ విజయవాడ :విజయవాడ రైల్వే స్టేషన్‌లో బుధవారం రాత్రి పోలీసులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పూరీ–తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి అక్రమ రవాణా జరుగుతోందన్న ముందస్తు సమాచారంతో ఈగల్ మరియు ఆర్‌పీఎఫ్ (ఆర్ పి యాఫ్) సిబ్బంది సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు. రైలులోని ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేయగా, సుమారు 65 కేజీల గంజాయి లభ్యమైంది. ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న 8 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈగల్ టీం సీఐ రవీంద్ర మాట్లాడుతూ... నిందితులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. గంజాయి ఎక్కడి నుంచి వస్తోంది, ఎక్కడికి తరలిస్తున్నారు అనే కోణంలో ఆరా తీస్తున్నామన్నారు. మత్తు పదార్థాల రవాణాపై ఉక్కుపాదం మోపుతామని, స్టేషన్లలో తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.


## అచీవర్స్ పాఠశాలలో అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు





పొలిటికల్ పవర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో రాంప్రసాద్ : అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో శ్రీరామనవమి సందర్భంగా ఈరోజు ముందస్తు శ్రీరామనవమి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి. హెచ్ . పల్లవి సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటగా విద్యార్థిని విద్యార్థులు తమ ఉపన్యాసాలు మరియు పద్యాల ద్వారా శ్రీరామనవమి విశిష్టతను తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సంపూర్ణ రామాయణం నాటిక అలనాటి రామాయణం నేడు కనుల ముందు అనే విధంగా కళ్లకు కట్టినట్లు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని మన సంస్కృతి, సంప్రదాయాలు విద్యార్థిని విద్యార్థుల ద్వారా ముందు తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో ఇలాంటికార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సి. హెచ్. పల్లవి మాట్లాడుతూ రామాయణం యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి. హెచ్. పల్లవి, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది మరియు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.





## సీతారాముల కల్యాణ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఆత్రం సుగుణక్క

పొలిటికల్ పవర్ న్యూస్, కొమురంభీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి :జాడే శ్రీనివాస్ మర్చి,26. ఆసిఫాబాద్: పట్టణంలోని జన్కాపూర్ శ్రీ కోదండ రామాలయంలో ఈ నెల 27న నిర్వహించనున్న సీతారాముల వారి కల్యాణ మహోత్సవానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పరిశీలించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులతో కలిసి కార్యక్రమ స్థలాన్ని సందర్శించిన ఆమె, జరుగుతున్న ఏర్పాట్లపై సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు. మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో,ఘనంగా నిర్వహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండ భారతి, కార్తీక్, వినోద్,నాయకులు జావిద్,తారిక్ బాయ్, ఆసిఫ్,చందు,భీంరావ్, శైలు,సాయి,రాము,తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సరండి పాఠశాల దుస్థితి









పొలిటికల్ పవర్ న్యూస్, కొమురంభీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్ మర్చి,26.వాంకిడి మండలం : సరండి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ప్రస్తుతం కనీస మౌలిక సదుపాయాల లేమితో దయనీయ స్థితిలో ఉందని విద్యార్థులతల్లిదండ్రులు,గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చదువుకోడానికి వచ్చే చిన్నారులు తాగునీరు,మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేక నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.పాఠశాలలో తాగునీటి సౌకర్యం సరిగా లేకపోవడంతో విద్యార్థులు దాహంతో బాధపడుతున్నారు. కొన్నిసార్లు దూర ప్రాంతాల నుండి నీరు తెచ్చుకోవాల్సి వస్తోందని తల్లిదండ్రులు చెబుతున్నారు.మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం వల్ల ముఖ్యంగా బాలికలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.దీనివల్ల వారిచదువుపై ప్రతికూలప్రభావం పడుతోందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణలో నెలలుగా ఉన్న ప్రమాదకర నీటి గుంత చిన్నారుల ప్రాణాలకు ముప్పుగా మారింది. ఆటల సమయంలో పిల్లలు ఆ గుంతలో పడిపోతారేమోనన్న భయం తల్లిదండ్రులను వెంటాడుతోంది. అయినప్పటికీ, ఇప్పటివరకు ఆ గుంతను పూడ్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గ్రామస్థుల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ఇదిలా ఉండగా,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడి వ్యవహార శైలి కూడా వివాదాస్పదంగా మారింది. సమయపాలన పాటించడం లేదని, తరచూ ఆలస్యంగా రావడం లేదా గైర్హాజరు కావడం జరుగుతోందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. స్థానికులు ప్రశ్నిస్తే సరైన సమాధానాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని, కొంతమందితో దురుసుగా మాట్లాడుతున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్థులు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని,పాఠశాల ఆవరణలో ఉన్న ప్రమాదకర నీటి గుంతను వెంటనే పూడ్చి విద్యార్థుల భద్రతను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా,పాఠశాల నిర్వహణపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ప్రధాన ఆశ్రయం. అలాంటి పాఠశాలల్లో ఈ విధమైన పరిస్థితులు కొనసాగడం విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సరండి పాఠశాల పరిస్థితిని మెరుగుపరచాలని వారు కోరుతున్నారు.

# ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలి !!

### - విధి నిర్వహణలో ప్రమాదం... లైన్ మెన్‌కు తీవ్ర గాయాలు

### - ఇన్సూరెన్స్ , భద్రత పరికరాలు కల్పించాలి - మున్సిపల్ కార్మికుల కోసం ప్రత్యేక ప్రమాద ఆర్థిక నిధిని ప్రకటించాలి - కరీంనగర్ మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్




పొలిటికల్ పవర్ తెలుగు దినపత్రిక పిఎన్9 టీవీ తెలుగు న్యూన్, కరీంనగర్ జిల్లా న్యూస్ ప్రతినిధి : విధి నిర్వహణలో భాగంగా మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై తీవ్రంగా గాయపడిన మున్సిపల్ విద్యుత్ లైన్ మెన్ శివకృష్ణను కరీంనగర్ మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్, 58వ డివిజన్ కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ గారు పరామర్శించారు. జిల్లాలోని అల్గునూరు ప్రాంతంలో విధులు నిర్వహిస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే నగర మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలగని శ్రీనివాస్ గారితో కలిసి సర్దార్ రవీందర్ సింగ్ గారు సురక్ష ఆసుపత్రికి చేరుకుని బాధితుడిని పరామర్శించారు. లైన్ మెన్ శివకృష్ణ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, అతనికి మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ గారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారని, అయితే వారికి సరైన రక్షణ పరికరాలు, భద్రతా ప్రమాణాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది లైన్ మెన్‌లు ఇన్సూరెన్స్ సౌకర్యం లేకుండా పనిచేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. "మున్సిపల్ కార్మికుల ప్రాణాలకు విలువ లేదా? రోజూ ప్రాణాల మీదకు తెచ్చుకుని పనిచేస్తున్న లైన్ మెన్‌లకు కనీస భద్రతా పరికరాలు కూడా అందించకపోవడం తీవ్ర నిర్లక్ష్యం" అని విమర్శించారు. మున్సిపల్ కార్మికులందరికీ తక్షణమే నాణ్యమైన భద్రతా పరికరాలు (సేఫ్టీ కిట్లు, గ్లవ్స్, హెల్మెట్లు) అందించాలని, ప్రతి కార్మికుడికి సమగ్ర ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని సర్ధార్ రవీందర్ సింగ్ గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురైన కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని కూడా ఆయన కోరారు. పేద కుటుంబాలకు చెందిన ఈ కార్మికులు ప్రమాదాలకు గురైతే వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గాయపడిన శివకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తానని సర్దార్ రవీందర్ సింగ్ హామీ ఇచ్చారు. విద్యుత్ ఘాతానికి గురైన మున్సిపల్ లైన్ మెన్ శివకృష్ణ ను పరామర్శించిన మాజీ మేయర్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొ రేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న సాధా బైనామాదరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించిన విషయం గురించి మాట్లాడుతోంది. ప్రతి జిల్లాకు 70 గ్రామాలను ఎంపిక చేసి రాష్ట్రంలోని అన్ని ఆంగుళాక్షణ దశల వారీగా సర్వే చేయనున్నారు. ఇందులో ప్రతి సర్వే నెంబర్‌కు ఆధార్ నెంబర్ మాదిరిగానే 'భూధార్' కేటాయింపు ద్వారా వెల్లడించారు. ఎప్రిల్ చివరి నాటికి హైదరాబాద్‌లో 'భూ భారతి' పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తామని తెలిపారు. 1. పెండింగ్ దరఖాస్తులు: గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాధారణ మాళ్లకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి ఉపేక్షించింది. 2. భూసర్వే: 413 గ్రామాలకు గాను 5 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా టీవెర్ సర్వే నిర్వహించారు. 3. భూధార్ కేటాయింపు: ప్రతి సర్వే నెంబర్‌కు ఆధార్ లాంటి భూధార్ కేటాయించి దీంతో భూములున్న ఆసాములు, రైతులు అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. 4. కోర్టుల చట్టాలు: కొత్తగా సర్వే చేసిన భూ ఆధార్ కార్డులను కూడా అమలులోకి తీసుకురావాలని ప్రభుత్వం దృష్టి.







# కడప జిల్లా ఈవీఎం ల గోడౌన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

కడప పొలిటికల్ పవర్9టీవీతెలుగు ఏం,వెంకటేశ్వర్లు, కడప జిల్లా మార్చి 26 గురువారం :- ఉదయము స్థానిక కలెక్టరేట్ భావన సముదాయంలోని ఈవీఎం గోడలను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమీక్షంలో జిల్లా కలెక్టర్ ట్రాక్టర్ డా, శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనకేలో భాగంగా,, ఈవీఎం లోను భద్రపరిచిన గోడలను తనిఖీ చేయడం జరిగింది అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటపతి, హెచ్ సెక్షన్ సూపర్డెంట్ ఈ, శ్రీకాంత్ రెడ్డి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు లక్ష్మణరావు ( బిజెపి) జనార్ధన్ బేబీ బుల్ల,( తెలుగుదేశం పార్టీ) గౌస్ (కాంగ్రెస్) ఫయాజ్ అహ్మద్, (వైసిపి ) డాక్టర్ శ్రీనివాసులు ఆప్ (ఆప్ ) విశ్వనాథ్ ( జె ఎస్పి తదితరులు పాల్గొన్నారు,

# టిఆర్పి పార్టీలో భారీగా యువత చేరికలు

### - హైదరాబాద్ ఉప్పల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం



పొలిటికల్ పవర్ తెలుగు దీనపత్రిక వనపర్తి జిల్లా బ్యూరో 26 మర్చి 2026:

తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఉప్పల్ కార్యాలయంలో టీఆర్పి వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి విజయ్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున యువకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) సమక్షంలో ఘనంగా పార్టీ కండువాలు కప్పి సాధనంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... యువత టిఆర్పి పార్టీ వైపు ఆకర్షితులు అవుతుండటం పార్టీ అభివృద్ధికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత మంది యువతను పార్టీలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా పలువురు యువకులు టిఆర్పి పార్టీలో చేరి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి విజయ్ యాదవ్, నియోజకవర్గ నాయకులు అరుణ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే గోపాల్పేట్ మండల ప్రధాన కార్యదర్శి మాలిక్, ఏదుల మండల అధ్యక్షులు ఎస్ భాను ప్రకాష్, మండల నాయకులు నరేష్, తాడిపత్రి గ్రామ అధ్యక్షులు జి దేవేందర్, సాగర్ గ్రామ నాయకులు వి శివకుమార్, అలాగే సత్యం, శరణ్, శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుది ఏకంగా క్రెడిట్ దోపిడి

## - సమావేశంలో శ్రీ వైయస్ జగన్ వెల్లడి







తాడేపల్లి, (పొలిటికల్ పవర్): చంద్రబాబు ఏకంగా క్రెడిట్ దోపిడి చేస్తున్నారని, ఆ దిశలోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీ తామే తెచ్చినట్లు బిల్డప్ ఇస్తూ ఆర్భాటంగా ప్రచారం చేసుకున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తేల్చి చెప్పారు. నిజానికి 2022లో తన దావోస్ పర్యటనలో ఆదిత్య మిట్టల్‌ను కలిశానని, రాష్ట్రంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై అప్పుడే దాదాపు అవగాహన కుదిరిందని, తగిన భూమి ఇచ్చేందుకు కూడా అంగీకరించామని, అంతే కాకుండా అప్పుడే ఆ కంపెనీ కర్నూలు జిల్లాలో నిర్మాణంలో ఉన్న గ్రీన్‌కో ప్రాజెక్టులోనూ రూ.4800 కోట్ల పెట్టుబడికి అవగాహన కదుర్చుకుందని ఆయన వెల్లడించారు. అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలతో పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమైన శ్రీ వైయస్ జగన్, కూటమి ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఆర్సెనాల్ మిట్టల్ స్టీల్ కంపెనీ గురించి అంతగా ప్రచారం చేసుకుంటున్న సీఎం చంద్రబాబు, అదే నక్కపల్లిలోని బల్క్ డ్రగ్ పార్క్ ప్రాజెక్ట్ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. అసలు ఆ ప్రాజెక్టు ఏమైందని నిలదీశారు. దురుద్దేశంతో అక్కడ భూవివాదాన్ని సృష్టించిన చంద్రబాబు, దాన్ని ముందుకు సాగనివ్వడం లేదని చెప్పారు. జగన్ 2 లో పార్టీ కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామన్న శ్రీ వైయస్ జగన్, నియోజకవర్గాల పెంపు ఒక గుడ్‌న్యూస్ అని చెప్పారు. అసెంబ్లీ, పార్లమెంటు సీట్ల పెంపు హర్షణీయం అన్న ఆయన, దాని వల్ల ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సీట్లు కూడా గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. ఇంకా దాని వల్ల కార్యకర్తలు కూడా నాయకులుగా ఎదిగే అవకాశం వస్తుందని, ఉత్సాహం. పటిమ ఉన్న వారికి ప్రోత్సాహం ఇస్తామని చెప్పారు. ఇంకా ఈ సమావేశంలో శ్రీ వైయస్ జగన్ ఏం మాట్లాడారంటే..: నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్న విషయం మీకు తెలిసిందే. కొన్ని ముఖ్యమైన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం అవుతున్నాం. అందులో భాగంగా ఈరోజు అద్దంకి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలతో సమావేశం అవుతున్నాం. 2019 ఎన్నికల్లో మనం 151 సీట్లు గెల్చుకున్నా, అద్దంకిలో గెలవలేకపోయాం. కాగా, ఇప్పుడు ఆ నియోజకవర్గంలో మంత్రిపై తీవ్ర వ్యతిరేకత ఉంది. చంద్రబాబుకన్నా ఇంకా ఎక్కువ వ్యతిరేకత ఇప్పటి మంత్రిపై ఉంది. అద్దంకి నియోజకవర్గంలో డాక్టర్ అశోక్‌కుమార్‌ను తీసుకొచ్చాం. ఆయన మంచి డాక్టర్. రాక్షస రాజ్యంలో మనం ఉన్నాం, కాబట్టి చాలా పోరాడాల్సి ఉంటుందని తెలిసినా, అశోక్ ముందుకొచ్చాడు. 5 ఏళ్లు పోరాటానికి సిద్ధమయ్యాడు. కార్యకర్తలకు తోడుగా నిలబడుతున్నాడు.

**చంద్రబాబు దగా. పచ్చి మోసం:** ఈరోజు రాష్ట్రంలో పరిస్థితి ఏమిటన్నది నా కంటే మీరే బాగా చెప్పగలరు. ఎన్నికల ముందు చంద్రబాబు ఏం చెప్పారు? ఆ తర్వాత ఏం చేస్తున్నాడు.. అందరికీ తెలుసు. నాడు ఆయన ఏమన్నాడు. జగన్ ఇస్తున్నవన్నీ అలాగే అమలు చేయడమే కాకుండా, సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ కూడా ఇస్తానన్నాడు. కానీ, ఆ తర్వాత ఏం చేశారు? ఎన్నికలై పోగానే చంద్రబాబు మ్యానిఫెస్టోను చెత్తబుట్టలో వేశారు. ఇప్పుడు మూడు బడ్జెట్లు అయిపోయాయి. ఇంకా మిగిలినవి కేవలం రెండు మాత్రమే. కానీ ఏ పథకం అమలు లేదు. జగన్ ఇచ్చినవన్నీ పోయాయి. అన్నీ ఎగ్గొట్టాడు. చివరకు సూపర్‌సిక్స్, సూపర్‌సెవెన్ కూడా మోసాలయ్యాయి. బిర్యానీ కథ దేవుడెరుగు. ఉన్న పలావు పోయింది. దీన్ని ప్రజలు ఇంటింటా చర్చించుకుంటున్నారు.

**అంతా దోచుకో. తినుకో. పంచుకో (డీటీపీ):** మన హయాంలో ఆ 5 ఏళ్లలో దాదాపు రూ.3.31 లక్షల కోట్ల అప్పు చేస్తే, అందులో రూ.2.73 లక్షల కోట్లు, డీబీటీ ద్వారా అక్కచెల్లెమ్మల ఖాతాలకు నేరుగా బదిలీ చేశాం. ఆధార్ నెంబర్లు, బ్యాంక్ ఖాతాలతో సహా ఎవరికి, ఎంతిచ్చామో చెప్పగలం. కానీ రెండేళ్లు కూడా కాకముందే చంద్రబాబు చేసిన మొత్తం అప్పులు రూ.3.37 లక్షల కోట్లు దాటాయి. కానీ, జగన్ ఇచ్చిన పథకాలు లేవు. ఇంకా సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ కూడా లేవు. మరి నాడు, జగన్ ఎలా చేశాడు. మరి ఇప్పుడు చంద్రబాబు హయాంలో ఎందుకు చేయడం లేదు అన్నదానిపై ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది. చంద్రబాబు ఎందుకు ఇవ్వడం లేదు అంటే.. ఇప్పుడంతా దోచుకో. తినుకో. పంచుకో. ఎక్కడ పడితే అక్కడ దోపిడి. రాష్ట్ర ఖజానాకు ఆదాయం రావడం లేదు. అదంతా చంద్రబాబు, ఆయన బినామీలు, ఆ పార్టీ నేతలు, ఎమ్మెల్యేల జేబుల్లోకి పోతోంది. లిక్కర్ మొదలు ప్రతి చోటా దోపిడి. ఎక్కడా ఎమ్మార్పీకి మద్యం అమ్మడం లేదు. వేలం పాటలు నిర్వహించి, బెల్టు షాపులు నడుపుతున్నారు. మద్యం అధిక ఆదాయం ప్రభుత్వానికి రావడం లేదు. అంతా మాఫియాకు చేరుతోంది. ఇంకా ఇసుక, మట్టి, ల్యాటరైట్.. దేన్నీ వదలడం లేదు. మరోవైపు అధిక ధరలకు పీపీఏలతో అవినీతికి పాల్పడుతున్నారు. మనం యూనిట్ విద్యుత్ రూ.2.49కే పీపీఏ చేసుకుంటే, ఇప్పుడు రూ.4.60కి చేసుకుంటున్నారు. మనం రైతులకు ఉచిత విద్యుత్ 25 ఏళ్లు ఇవ్వాలని సంకల్పించి, యూనిట్ విద్యుత్‌ను రూ.2.49కే చేసుకుంటే విమర్శించారు. కానీ వీరు ఏకంగా యూనిట్ విద్యుత్‌ను రూ.4.60 చొప్పున పీపీఏ చేసుకున్నారు. అమరావతిలో చదరపు అడుగు నిర్మాణానికి రూ.11 వేలు ఖర్చు చేస్తున్నారు. బెంగళూరు, హైదరాబాద్ వంటి మహానగరాల్లో చదరపు అడుగు నిర్మాణానికి రూ.4 వేలతో ఫైవ్‌స్టార్ లెవెల్‌లో కట్టొచ్చు. కానీ ఇక్కడ ఏకంగా అదే చదరపు అడుగు నిర్మాణానికి రూ.11 వేలు ఖర్చు చేస్తున్నారు. ఇంకా భూములు శనక్కాయలు, బెల్లానికి ఇస్తున్నారు. చంద్రబాబు బంధువు, బాలకృష్ణ అల్లుడికి రూ.5 వేల కోట్ల విలువైన భూములు దోచి పెడుతున్నారు. ఈ రకంగా రాష్ట్ర ఆదాయాలు రాష్ట్రానికి రావడం లేదు.

**పరిపాలన లేదు. వ్యవస్థలన్నీ కుప్పకూలాయి:** చంద్రబాబు ప్రభుత్వంలో అసలు పరిపాలన అనేది లేదు. అన్ని వ్యవస్థలు కుప్పకూలాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ లేక, పిల్లలు చదువులకు దూరం అవుతున్నారు. బకాయిలతో కలిపి ఈ ఏడాది విద్యాదీవెన, వసతి దీవెనకు సుమారు రూ.10 వేల కోట్లు కావాలి. కానీ ఈ ఏడాది బడ్జెట్‌లో పెట్టింది రూ.2,600 కోట్లు మాత్రమే. ఆరోగ్యశ్రీకి రూ.3,150 కోట్లు బకాయి పెట్టారు. దీంతో నెట్‌వర్క్ ఆస్పత్రులు పథకంలో వైద్యం చేయడం లేదు.నాడు--నేడు మనబడి లేదు. ఇంగ్లిష్ మీడియమ్ లేదు. మూడో తరగతి నుంచి టోఫెల్ శిక్షణ లేదు. పిల్లలకు ట్యాబ్‌లు లేవు. గోరుముద్దలో క్వాలిటీ లేదు. చదువులు పూర్తిగా తిరోగమనంలో ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు తగ్గిపోతున్నాయి.విద్య, వైద్యం పరిస్థితి ఇలా ఉంటే.. రైతుల పరిస్థితి మరీ దారుణం. ఏ పంటకూ గిట్టుబాటు ధర రావడం లేదు. రైతుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. అంత దారుణంగా వ్యవసాయం ఉంది.

**మండుతున్న ధరలు. పట్టని ప్రభుత్వం:** పూర్తిస్థాయిలో యుద్ధం జరగకముందే దాని పేరు చెప్పి ధరలు దారుణంగా పెంచారు. వంట నూనె లీటరు రూ.40 పెరిగింది. యుద్ధం పేరు చెప్పి ధర పెంచేశారు, పప్పులు కేజీకి రూ.15 నుంచి రూ.20 వరకు పెరిగాయి. ఉచిత గ్యాస్‌కు దిక్కులేదు. మరోవైపు గ్యాస్ సిలిండర్లు ఇప్పటికే బ్లాక్‌లో అమ్ముతున్నారు. సిలిండర్ రూ.2 వేలు, రూ.3 వేలకు అమ్ముతున్నారు. పరిస్థితి ఇలా ఉంటే, ఈ పెద్దమనిషి ఏమంటున్నాడు. కిరోసిన్ ఇస్తాడంట. లీటరు కిరోసిన్ ఇస్తాడంట. పండగ చేసుకోమంటున్నాడు. అసలు కిరోసిన్ స్టవ్‌లు ఎక్కడున్నాయి. చివరకు గుడ్ల ధర కూడా పడిపోయింది. మొక్కజొన్న కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) రూ.2,400 ఎమ్మెస్పీ అయితే రూ.1,400 కూడా అడిగే వాడు లేదు. ఇంకా కొకో, అరటి, శనగ, టమోటా.. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. రైతుల పరిస్థితి ఇదీ.

**చంద్రబాబు క్రెడిట్ దోపిడి:** చంద్రబాబు పాలనంతా వైఫల్యం. కానీ, మాటలు కోటలు దాటుతాయి. కానీ చేతలుండవు. ఆయన చేస్తున్న దాన్ని క్రెడిట్ చోరీ కాకుండా క్రెడిట్ దోపిడి అనాలేమో. చంద్రబాబు ఇటీవలి క్రెడిట్ దోపిడి గురించి చెప్పాల్సి వస్తే.. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను తాను తెచ్చినట్లు బిల్డప్ ఇస్తూ.. ఆర్భాటంగా జోరుగా ప్రచారం చేసుకుంటున్నాడు. చంద్రబాబు క్రెడిట్ దోపిడికి కనీసం హద్దు ఉండాలి.ఆదిత్య మిట్టల్‌ను 2022లో నేను దావోస్‌లో కలిశాను. అప్పట్లోనే ఇక్కడి గ్రీన్‌కో ప్రాజెక్టులో పెట్టుబడికి కూడా రెడీ అయ్యారు. రూ.4,800 కోట్ల పెట్టుబడితో ఆ ప్రాజెక్టులో వారు భాగస్వాములయ్యారు. కర్నూలు జిల్లాలో కడుతున్న పంప్డ్ స్టోరేజీ ప్లాంట్‌లో ఆ పెట్టుబడి పెట్టారు. ఇంకా అప్పట్లోనే ఎస్సార్ స్టీల్ వారు కొనుగోలు చేసి, రూ.1000 కోట్ల పెట్టుబడితో విస్తరణకు రెడీ అయ్యారు. ఆ మేరకు అగ్రిమెంట్లు కూడా జరిగాయి.అవే కాకుండా, ఇక్కడ కొత్త స్టీల్ ప్లాంట్ పెట్టాలని ఆహ్వానించి, వారికి తగిన భూములు చూపాలని అధికారులను ఆదేశించాను.దాంతో అధికారులు కాకినాడ సెజ్‌లో, మూలపేట, నక్కపల్లిలో భూములు చూపితే, వారికి నక్కపల్లి నచ్చింది. అక్కడ మనకు ఏపీఐఐసీ భూములుంటే, వాటిలో 2,200 ఎకరాలు ఇవ్వడానికి సిద్ధమయ్యాం. ఆలోగా ఎన్నికలు వచ్చాయి. ప్రభుత్వం మారింది. దాన్ని చంద్రబాబు ముందుకు తీసుకెళ్లాడు. ఒక జూమ్ కాల్‌తో మిట్టల్ కంపెనీ వచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. అసలు మిట్టల్ అనేవాడు చంద్రబాబు సుందర ముఖార విందాన్ని చూసి వచ్చినట్లు బిల్డప్ ఇస్తున్నాడు. విశాఖలో అదానీ డేటా సెంటర్ కూడా అంతే. అది మన హయాంలోనే వచ్చింది. అది కూడా తానే తెచ్చినట్లు చంద్రబాబు ప్రచారం. ఇక్కడ ఆశ్చర్యకరమైన మరో విషయం. అదే నక్కపల్లిలో 2023లో బల్క్ డ్రగ్ పార్కును 13 రాష్ట్రాలలో పోటీ పడి తెచ్చాం. కేంద్రం రూ.1000 కోట్లు ఇవ్వడానికి కూడా సిద్ధమైంది. కానీ, చంద్రబాబు వచ్చాక, ఆ బల్క్ డ్రగ్ పార్క్ పనులు జరగడం లేదు. అడుగులు ముందుకు పడడం లేదు. దాని వల్ల లక్షల కోట్లు పెట్టుబడులు వస్తాయి. ఉద్యోగాలూ వస్తాయి. అయినా భూముల పేరుతో వివాదాస్పదం చేశారు. దాంతో ఆ పనులు నిల్చిపోయాయి. అలా కొన్ని ప్రాజెక్టుల పని చేయడం లేదు.

**పోర్టుల్లో పనుల నిలిపివేత:** నాడు మన ప్రభుత్వంలో మూడు పోర్టుల పనులు వేగంగా చేశాం. నిధుల సమీకరణ ప్రక్రియ కూడా పూర్తి చేశాం. రామాయపట్నం పోర్టు దాదాపు 80 శాతం పూర్తి చేశాం. మూలపేట పోర్టు పనులు 30 శాతం పూర్తి చేశాం.మచిలీపట్నం పోర్టు 30 శాతం మన హయాంలోనే పూర్తి చేశాం. కానీ, ఈ మూడింటి పనులు ఆగిపోయాయి. ఎందుకంటే, జగన్‌కు పేరు రావొద్దని పనులు ఆపారు. ఇప్పుడు ఆ చుట్టుపక్కల భూములను చంద్రబాబు తన వారితో కొనిపిస్తున్నాడు. అప్పటి వరకు పోర్టుల పనులు ఆపేశారు. ఇప్పటికే భూములు ఇచ్చామని, ఇంకా భూములు లేవని మచిలీపట్నం పోర్టు వద్ద అక్కడి రైతులు ఆవేదన చెందుతున్నారు.ఇలా ప్రతి అడుగులోనూ నాకేమిటి అంటూ చంద్రబాబు దోచుకోవడమే. ఆ దిశలోనే ఈ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇలాంటి వాతావరణంలో రేపు 2029 ఎన్నికలు జరగబోతున్నాయి.


**అసెంబ్లీ, పార్లమెంటు సీట్ల పెంపు. గుడ్‌న్యూస్:**

గుడ్‌న్యూస్ ఏమిటంటే.. రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల సీట్లు పెరుగుతున్నాయి. అసెంబ్లీ సీట్లు 175 నుంచి 263కి, పార్లమెంటు నియోజకవర్గాలు 25 నుంచి 38కి పెరగనున్నాయి. అలాగే వాటిలో ఎస్సీ ఎస్టీలకు 50 శాతం సీట్లు పెరుగుతాయి. ఇంకా మహిళలకు 33 శాతం చొప్పున అసెంబ్లీలో 88 సీట్లు, 13 ఎంపీ సీట్లు దక్కనున్నాయి. నాడు మన ప్రభుత్వ హయాంలో మహిళలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం ఇచ్చాం. అందుకోసం చట్టం కూడా చేశాం. ఆ విధంగా మహిళలకు సాధికారత ఇచ్చాం.

**జగన్ 2 లో కార్యకర్తలకు ప్రాధాన్యం:**

ఇప్పుడు 2029లో ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు పెరుగుతాయి దీని వల్ల కార్యకర్తల నుంచి లీడర్లు ఎదుగుతారు. నాయకత్వ పటిమ చూపే వారికి, అడుగులు వేయడానికి సిద్ధమవుతారో అందరికీ జగన్ న్యాయం చేస్తాడు. ఈసారి జగన్ 2 లో కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తాం.నాడు మన హయాంలో రెండేళ్లు కోవిడ్ వల్ల కార్యకర్తలపై దృష్టి పెట్టలేకపోయాం. పాలన, బటన్ నొక్కడంపై ఎక్కువ ధ్యాస పెట్టాల్సి వచ్చింది. మీ అందరికీ భరోసా ఇస్తున్నాను. ప్రజలకు ఇంకా మంచి చేయడమే కాకుండా, కార్యకర్తలకు కూడా మంచి జరుగుతుంది. జగన్ 2 లో ప్రజలకు మంచి చేసే కార్యక్రమం మీ ద్వారానే జరుగుతుంది. కాబట్టి, రాబోయేవి చాలా మంచి రోజులు. ఇప్పటికే రెండేళ్లు గడిచాయి. ఇంకా మిగిలింది మూడేళ్లు. అందులో చివరి ఏడాదిన్నర నేను పాదయాత్రలో ఉంటాను. దాంతో మొత్తం పార్టీ ప్రజల కోసం నేరుగా రంగంలోకి దిగుతుంది. అప్పుడు చంద్రబాబుకు సినిమా చూపిస్తాం. కాగా, చంద్రబాబు చేసే రెడ్‌బుక్ పాలన, అన్యాయాలకు టైమ్ దగ్గరకొచ్చిందని, ఇంకా వాటి గురించి భయపడాల్సిన అవసరం లేదని శ్రీ వైయస్ జగన్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షుడు మేరుగు నాగార్జున, అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గం ఇంఛార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్‌తో పాటు, నియోజకవర్గంలో పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## గురుకుల సీటు సాధించిన బి రక్షితను సన్మానించిన సర్పంచ్, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లు



పొలిటికల్ పవర్ తెలుగు దినపత్రిక వనపర్తి జిల్లా బ్యూరో 26 మర్చి 2026: తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 2026-2027 గురుకుల పాఠశాల నోటిఫికేషన్ లో భాగంగా ఎంట్రెన్స్ పిలిమినరీ పరీక్షలలో పెద్దమందడి మండలం చిలుకటోని పల్లి గ్రామానికి చెందిన నాలుగవ తరగతి చదువుతున్న బాజ రక్షిత 100కు 86 మార్కులతో ఉత్తీర్ణత సాధించడంతో గురువారం రోజు చిలకటోనీ పల్లి ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు బాజ శివరాములు శైలజ, కుమార్తె బాజ రక్షితను సర్పంచ్ అశ్విత, ఉప సర్పంచ్ మాందాపురం చిన్న రాములు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాలమూరు పద్మ, ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, ఉపాధ్యాయురాలు భారతి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు జి మంజుల రెడ్డి, ఎం రమేష్, బాజ శేఖర్, చిన్న సత్యన్న తదితరులు పాల్గొని సన్మానించడం జరిగింది. ఉన్నతమైన విద్యలను అభ్యసించి మరెన్నో శిఖరాలకు ఎదుగుతూ గ్రామానికి గొప్ప పేరు తీసుకురావాలని అభినందించడం జరిగింది.


# ట్రోల్, గ్యాస్ నిల్వలపై ఆందోళన వద్దు

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

పొలిటికల్ పవర్ తెలుగు దినపత్రిక పిఎన్9 టీవీ తెలుగు న్యూస్ :రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ మరియు గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు స్పష్టం చేశారు.నేడు శాసనమండలి సమావేశపు హాలులో మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి ఆయన నిర్వహించిన సమీక్షా సమావేశంలోని ముఖ్యాంశాలు: నిల్వలు పుష్కలం: హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఇంధన నిల్వలు తగినంతగా ఉన్నాయి. వదంతులు నమ్మకండి: సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు కథనాలను నమ్మి ఆందోళన చెందవద్దు. అదనపు నిల్వలు వద్దు: అవసరానికి మించి పెట్రోల్, గ్యాస్‌ను నిల్వ చేసుకోవద్దని వినియోగదారులకు విజ్ఞప్తి. అధికారులకు ఆదేశం: బంకుల వద్దకు వచ్చే చివరి వాహనదారునికి కూడా పెట్రోల్ దొరుకుతుందనే భరోసా కల్పించాలి.కఠిన చర్యలు: బ్లాక్ మార్కెట్ చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం. ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్ ఏజెన్సీలకు పూర్తి సహకారం అందిస్తుందని, సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పర్యవేక్షిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలోమంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ కిషన్ రావు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# అనకాపల్లి జిల్లా నక్కపల్లి ఉక్కు కర్మాగారం నిజంగా చాలా పెద్ద అభివృద్ధి సూచిక




పొలిటికల్ పవర్ తెలుగు దినపత్రిక పిఎన్9 టీవీ తెలుగు న్యూస్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్స్ బ్యూరో యామల రామమూర్తి. ఇప్పుడు దీనిని అన్ని కోణాల్లో --- ఆర్థిక, సామాజిక, పర్యావరణ, వ్యూహాత్మక దృక్కోణాల్లో --- విశ్లేషించి క్లియర్‌గా చూద్దాం

1. ప్రాజెక్ట్ సమగ్ర వివరాలు

స్థలం: అనకాపల్లి జిల్లా -- రాజయ్యపేట

పెట్టుబడి:

దశ 1: ?70,000 కోట్లు

దశ 2: ?1.5 లక్షల కోట్లు

ఉత్పత్తి సామర్థ్యం:

మొదటి దశ: 8.2 ఎంపీటీఏ

ఫైనల్ లక్ష్యం: 24 ఎంపీటీఏ

పూర్తి: 2029 (ఫేజ్ 1)

- ఇది పూర్తిగా "గ్రీన్ ఫీల్డ్ ం గ్రీన్ స్టీల్" ప్రాజెక్ట్ --- అంటే పర్యావరణానికి తక్కువ నష్టం కలిగించే ఆధునిక ప్లాంట్.

2. ఆర్థిక ప్రభావం

భారీ ఉపాధి అవకాశాలు

ప్రత్యక్షంగా: ది1 లక్ష ఉద్యోగాలు

పరోక్షంగా: 2--3 లక్షల వరకు (ట్రాన్స్‌పోర్ట్, సప్లై చైన్, హోటల్స్, చిన్న వ్యాపారాలు)

- స్థానిక వ్యాపారాలకు బూస్ట్

రియల్ ఎస్టేట్, రిటైల్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలు వేగంగా పెరుగుతాయి

చిన్న వ్యాపారాలు (టీ షాపులు నుంచి హోటల్స్ వరకు) విస్తరిస్తాయి

- రాష్ట్ర జిడిపి పెరుగుదల

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ మ్యాప్‌లో టాప్ స్థానం పొందే అవకాశం

ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యం పెరుగుతుంది

3. ఇండస్ట్రీ స్థాయి ప్రభావం

ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం ఉన్న భారీ ప్లాంట్లను సవాలు చేస్తోంది:

-- ప్రపంచంలో టాప్ ప్లాంట్

-అనకాపల్లి ప్లాంట్ పూర్తి స్థాయిలో వస్తే:

భారత్ ప్రపంచంలో టాప్ స్టీల్ ప్రొడ్యూసర్‌గా మరింత బలపడుతుంది

"మేక్ ఇన్ ఇండియా"కి పెద్ద బలం

4. టెక్నాలజీ ం ఇన్నోవేషన్

స్లర్రీ పైప్‌లైన్

-బైలడిల్లా నుంచి రా మెటీరియల్

-ఖర్చు 60--70% తగ్గింపు

ట్రాఫిక్ ం కాలుష్యం తగ్గింపు

- గ్రీన్ స్టీల్ కాన్సెప్ట్

గ్రీన్ హైడ్రోజన్ వినియోగం

సౌర ం పవన విద్యుత్

నెట్ జీరో లక్ష్యం

- ఇది భవిష్యత్తులో ప్రపంచ స్టాండర్డ్ అవబోయే టెక్నాలజీ

5. పర్యావరణ ప్రభావం

- పాజిటివ్

కార్బన్ ఎమిషన్స్ తగ్గింపు

వ్యర్థాలను సిమెంట్ ఇండస్ట్రీలో వినియోగం

ట్రక్కుల సంఖ్య తగ్గడం వల్ల కాలుష్యం తగ్గుతుంది

- ఛాలెంజెస్

నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది

స్థానిక వ్యవసాయ భూములపై ప్రభావం ఉండొచ్చు

సరైన మానిటరింగ్ లేకపోతే పర్యావరణ ప్రమాదం

- సరైన నియంత్రణ ఉంటే ఇది "సస్టైనబుల్ మోడల్" అవుతుంది

6. సామాజిక ప్రభావం

- ప్రజల జీవనశైలి మార్పు

గ్రామాలు పట్టణాలుగా మారే అవకాశం

విద్య, హాస్పిటల్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మెరుగుదల

- స్కిల్ డెవలప్మెంట్

ఐటీఐ, డిప్లొమా, ఇంజినీరింగ్ వారికి అవకాశాలు

రోబోటిక్స్, ఏఐ వంటి నూతన రంగాల్లో ట్రైనింగ్

- సమస్యలు

భూముల స్వాధీనం

స్థానికుల పునరావాసం సమస్యలు

7. వ్యూహాత్మక ప్రాముఖ్యత

తీరప్రాంతం

? ఎగుమతులకు సులువు

ఇండియా స్టీల్ ఎగుమతుల్లో పెద్ద పాత్ర

చైనా వంటి దేశాలకు పోటీగా భారత్ ఎదగడం

8. ఫైనల్ వెర్డిక్ట్

- ఈ ప్రాజెక్ట్ నిజంగా:

- ఆంధ్రప్రదేశ్‌కు "గేమ్ ఛేంజర్"

- భారత్‌కు "ఇండస్ట్రియల్ పవర్"

- స్థానిక యువతకు "గోల్డెన్ ఆపర్చునిటీ"

కానీ...

- సక్సెస్ అవ్వాలంటే:

పర్యావరణ నియంత్రణ కఠినంగా ఉండాలి

స్థానిక ప్రజలకు న్యాయం చేయాలి

పారదర్శకత అవసరం



# జలగల గెడ్డ పీవీటీజీ గిరిజనులపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు

## గిరిజన నాయకుడు కిల్లో రామారావు

పొలిటికల్ పవర్ తెలుగు దినపత్రిక పిఎన్9 టీవీ తెలుగు న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా బ్యూరో పి ఎల్ మూర్తి : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం జలగల గెడ్డ పీవీటీజీ గిరిజనులుకు జరిగిన అన్యాయంపై జిల్లా కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట రెండు వారాలుగా దీక్ష శిబిరం ఏర్పాటు చేసి ఆందోళన చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు, తడిగిరి వైస్ సర్పంచ్ కిల్లో రామారావు విమర్శించారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ, జిల్లా ఎస్పీతో పాటు కూటమికి చెందిన కార్పొరేషన్ చైర్మన్లు దొన్ను దొర, శ్రావణ్ కుమార్, గంగులయ్య మరియు పాడేరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. వెనుకబడిన పీవీటీజీ గిరిజనులు తమ గ్రామానికి మంజూరైన జన్‌మన్ తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని మాత్రమే కోరుతున్నారని తెలిపారు. అయితే కొందరు స్థానిక నేతలు గిరిజనులను ఉపయోగించి నాటు సారా తయారు చేసి వారికి అమ్ముతూ లక్షలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. అదే సమయంలో జలగల గెడ్డ రహదారిని మూసివేసి గ్రామస్తులపై దాడులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ ఘటనలపై బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ గొడవలకు బీజేపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దుక్కెరి ప్రభాకర్ కారణమని, నాన్ ట్రైబల్‌లకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రశాంతంగా ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో కలహాలు రేపుతున్నారని ఆరోపించారు. అతనిపై పార్టీ చర్యలు తీసుకుని బీజేపీ నుండి తొలగించాలని జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారిని కోరారు. గిరిజనుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని, లేదంటే భవిష్యత్ పరిణామాలకు టీడీపీ కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు

# రైతుల భూమి, పంటల అభివృద్ధి -- ఉత్పత్తి గరిష్టం

### - పంట మార్పిడి -- నేలలో పోషకాలు పెరుగుతాయి
### - కొబ్బరి, పప్పు పంటలతో ఖర్చు తగ్గింపు, దిగుబడి పెరుగుదల
### - ఉద్యాన సాగుతో లాభాలు, ఉపాధి, ఎగుమతి అవకాశాలు





పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వారావుపేట టౌన్ రిపోర్టర్ (వడితే గణేష్ మార్చ్ 27) : రైతుల భవిష్యత్తుకు కీలకంగా పంట మార్పిడి ఉండాలని, ఒకే భూమిలో ఒకే పంటను వరుసగా సాగించకుండా వేర్వేరు పంటలను మార్చుతూ సాగించడంవల్ల భూసారం పెరుగుతుందని మున్సిపల్ చైర్పర్సన్ జూపల్లి శశికళ తెలిపారు. పప్పు ధాన్యాలు -- పెసలు, మినుములు -- సాగించడం ద్వారా నేలలో నత్రజని శాతం మెరుగుపడతుందని, భూమి ఆరోగ్యంగా మారుతుందని పేర్కొన్నారు. కొబ్బరి అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో ఉత్పాదకత పెంపు పథకం భాగంగా రైతులకు ఎరువులు అందజేత కార్యక్రమంలో చైర్పర్సన్ శశికళ ముఖ్య అతిథిగా హాజరై, శాలువాతో ఘనంగా సత్కరించబడ్డారు. ఈ సందర్భంగా రైతులు పంట మార్పిడితో కీటక వ్యాధులు తగ్గుతాయని, ఎరువుల వాడకం తగ్గినందున ఖర్చు తగ్గుతుందని, భూసారం పెరుగడంతో ఉత్పత్తి కూడా మెరుగవుతుందని తెలిపారు. అలాగే, వేర్వేరు పంటలకు వేర్వేరు నీటి అవసరం ఉండటం వల్ల నీటి వినియోగ సమతుల్యత కొనసాగుతుందని వివరించారు. కొబ్బరి అభివృద్ధి మండలి డిప్యూటీ డైరెక్టర్ మంజునాథ్ రెడ్డి ఉద్యాన సాగు ద్వారా పండ్లు, కూరగాయలు, పూల వంటి పంటలను ఉత్పత్తి చేయవచ్చని, సాధారణ పంటల కంటే ఎక్కువ లాభాలు, ఉపాధి అవకాశాలు, పోషకాహారం, ఎగుమతి అవకాశాలు కూడా లభిస్తాయని తెలిపారు. మామిడి, ద్రాక్ష వంటి పండ్లు విదేశాలకు ఎగుమతి అవుతూ విదేశీ మారక ద్రవ్యం పెరుగుతుందని, తక్కువ భూమిలో ఎక్కువ లాభం సాధించవచ్చని ఆయన స్పష్టం చేశారు. రైతు సంఘం నాయకులు కే. పుల్లయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఇన్నేళ్లలో కొబ్బరి అభివృద్ధి మండలి ద్వారా ఇక్కడి కొబ్బరి రైతులకు ఎరువులు అందించడం ఇదే మొదటిసారి కావడం వల్ల రైతుల్లో హర్షం నింపిందని తెలిపారు. కార్యక్రమంలో కొబ్బరి అభివృద్ధి మండలి వేగివాడ కొబ్బరి నర్సరీ డైరెక్టర్, సీనియర్ సైంటిస్ట్ రఘోత్తం, డీఓ శరత్, ఉద్యాన శాఖ విస్తరణాధికారి ఈశ్వర్, రైతు సంఘం నాయకులు తుంబురు ఉమా మహేశ్వర రెడ్డి, తలసిల ప్రసాద్, తాడేపల్లి రవి, జూపల్లి ప్రమోద్, కానూరి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు భూసారం పెంపు, ఉత్పాదకత పెరుగుదల, ఖర్చు తగ్గింపు, అధిక ఆదాయం సాధించేలా సాగు చేయవచ్చని స్పష్టమైన సందేశం వెలువడింది.

# హామీ మాటలు... కార్మికుల నిరాశ

### - జీతం పెంపు లేక ఇబ్బందులు
### - పెరిగిన ఖర్చులు... వంట భారం భారంగా
### - సమస్యలపై ధర్నాకు సన్నద్ధం



పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వారావుపేట టౌన్ రిపోర్టర్ (వడితే గణేష్ మార్చ్ 27) : మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపు, సమస్యల పరిష్కారం కోసం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎం ఐ ఎస్ మాడి రమేష్‌కు వినతిపత్రం అందజేసి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కమిటీ సభ్యురాలు యామిని మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన వేతన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాజా బడ్జెట్‌లో కూడా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఎలాంటి స్పష్టత లేకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందని తెలిపారు. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు వంట నిర్వహణను కష్టతరం చేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల మెనూ ఖర్చులు పెరగకపోవడంతో వంట ఏజెన్సీలపై అదనపు భారం పడుతోందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో నాణ్యమైన ఆహారం అందించడం కూడా సవాలుగా మారిందని అన్నారు. వంట గ్యాస్‌ను ప్రభుత్వమే అందించాలి, విద్యార్థుల మెనూ ఖర్చులను పెంచాలి, గుడ్ల సరఫరా బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పద్మ, నన్ని శారమ్మ, మహాలక్ష్మి, సీత తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పెట్టుబడి పెట్టలేని పరిస్థితుల్లో ఉన్నవారికి స్వయం సహాయక సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించాలి

## -- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం







పొలిటికల్ పవర్ తెలుగు దినపత్రిక వనపర్తి జిల్లా బ్యూరో 26 మార్చి 2026 : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు స్వయంగా ముందస్తు పెట్టుబడి పెట్టలేని పరిస్థితుల్లో ఉన్నవారికి, బయట అప్పులు చేయకుండా స్వయం సహాయక సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ గోపాలపేట మండల పరిధిలో బుద్ధారం గ్రామాన్ని సందర్శించి, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో గతంలో మంజూరై వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఇప్పటికే మంజూరు చేసిన ఈ ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారులను త్వరగా గుర్తించాలని తహసిల్దార్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల కమిటీని ఆదేశించారు. లబ్ధిదారులకు త్వరలోనే పట్టాలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో గతంలో కొందరు అకతవకలకు పాల్పడ్డారని కొందరు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ, ఇళ్ల నిర్మాణం కోసం ఎవరితోనూ అప్పులు చేయవద్దని సూచించారు. ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక అవసరం ఉంటే స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ ఎస్) ద్వారా రుణాలు తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా హౌసింగ్ పీడీ విఠోబా, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి విజయ్ కుమార్, తహసిల్దార్ తిలక్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.



# గురుకులంలో సీట్ సాధించిన బాజ రక్షతకు సన్మానం

## - రిపోర్టర్ బాజ శేఖర్ అభినందనలు

పొలిటికల్ పవర్ తెలుగు దీనపత్రిక వనపర్తి జిల్లా బ్యూరో 26 మర్చి 2026: పెద్దమందడి మండలం చిలకటోనిపల్లి చిలకటోని పల్లి ప్రభుత్వ పాఠశాలలో బాజ శివరాములు శైలజ దంపతుల కుమార్తె బాజ రాక్షత 4వ తరగతి చదువుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గురుకుల విద్యాసంస్థలో సిట్ సాధించడం జరిగింది. గ్రామానికి గర్వకారణంగా నిలిచిన విద్యార్థిని బాజ రక్షత గురుకుల విద్యాసంస్థలో సీట్ సాధించడం పట్ల స్థానిక రిపోర్టర్ బాజ శేఖర్ విద్యార్థిని ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బాజ శేఖర్ మాట్లాడుతూ... "గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా కృషి, పట్టుదలతో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చు అని రక్షత నిరూపించింది. ఆమె సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది" అని అన్నారు. రక్షతకు పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని రక్షతకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని అకాంక్షిస్తూ రక్షతకు ఉత్తమ భవిష్యత్తు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది. విద్యార్థిని బాజ రక్షిత గురుకుల సీటు సాధించడానికి ప్రోత్సహించిన పాఠశాల ఉపాధ్యాయురాలు భారతిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముమ్మల్ల అశ్విత, ఉప సర్పంచ్ మందాపురం చిన్నరాములు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాలమూరు పద్మ, ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, ఉపాధ్యాయురాలు భారతి, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు జి మంజుల రెడ్డి, ముమ్మల్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లకు న్యాయం చెయ్యమని అడిగితే అక్రమ కేసులా

## - ఆడపిల్లపై అత్యాచారం చేసిన నిందితున్ని, యాజమాన్యాన్ని కాపాడాలని కాంగ్రెస్ సర్కారు చేసిన భారీ కుట్ర - మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి








పొలిటికల్ పవర్ తెలుగు దినపత్రిక వనపర్తి జిల్లా బ్యూరో 26 మార్చి 2026.

ఆడపిల్లకు న్యాయం చెయ్యమని అడిగితే అక్రమ కేసులా పెడతారా, ఆడపిల్లపై అత్యాచారం చేసిన నిందితున్ని, యాజమాన్యాన్ని కాపాడాలని కాంగ్రెస్ సర్కారు చేసిన భారీ కుట్ర చేసిందని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్ లో అక్రమ కేసు లో అరెస్టు చేసిన నాయకులను కలిసి ధైర్యాన్ని చెప్పారు. బాలికపై జరిగిన అత్యాచారాన్ని ప్రశ్నించడానికి వెళ్లిన నాయకులు నందిమల్ల అశోక్, చీర్ల చందర్, మెకానిక్ శ్రీనులతో పాటు మరో ఆరుగురిని అక్రమంగా అరెస్ట్ చేసిన నేపథ్యంలో వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్లో వారిని కలిసి ధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లపై అత్యాచారం చేసిన నిందితున్ని యాజమాన్యాన్ని కాపాడాలని కాంగ్రెస్ సర్కారు చేసిన భారీ కుట్రలో బాగంగా నాయకులను అరెస్ట్ చేశారని వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వపరంగా బాధిత బాలికకు, కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి, వాకిటి శ్రీధర్, పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ఉంగ్లం తిరుమల్ మున్సిపల్ కౌన్సిలర్లు మురళి సాగర్ శ్రీకర్ గౌడ్ చింటూ సమద్ స్టార్ రహీం, కే మాణిక్యం, ధర్మనాయక్, డేగ మహేశ్వర్ రెడ్డి, నారాయణ నాయక్, హేమంత్ ముదిరాజ్, జోహార్ హుస్సేన్, సూర్యవంశం గిరి, యుగంధర్ రెడ్డి, చిట్యాల రాము, సునీల్ వాల్మీకి, అలీమ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలను అనుసంధానం చేస్తూ ప్రతి మండల కేంద్రానికి ఆర్టిసి బస్సుల సౌకర్యం

## - రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

పొలిటికల్ పవర్ తెలుగు దీనపత్రిక వనపర్తి జిల్లా బ్యూరో 26 మర్చి 2026: వనపర్తి నియోజకవర్గంలోనీ ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించేందుకు వనపర్తి ఆర్టిసి డిపోకు కొత్తగా 20 ఆర్ టీ సి బస్సులు కావాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి కోరారు. గురువారం రోజు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన అసెంబ్లీ హాల్ 1లో నిర్వహించినా ప్రత్యేక సమావేశంలో పలువురు ఎమ్మెల్యే లు, ఆర్ టీ సి యాజమాన్యం, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ... వనపర్తి పట్టణంలోని ఆర్టీసీ డిపో బస్టాండ్ వైపు రోడ్డులో డిపో గోడలకు అనుసంధానంగా ఉన్న చిరు వ్యాపార సముదాయాలను, వెనకాలకు జరిపి కట్టుకునే విధంగా చేసి రోడ్డు వెడల్పుకు ఆర్టీసీ డిపో యాజమాన్యం సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలో 20 ఎకరాలలో కొత్త బస్ డిపో నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న పాత డిపో స్థలంలో పట్టణ అభివృద్ధిని కాంక్షిస్తూ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి డిపోకు కొత్తగా 20 బస్సులను మంజూరు చేయాలని మంత్రిని కోరారు. వనపర్తి పట్టణంలో రెండు మినీ బస్సులను (సిటీ బస్సు మాదిరిగా) ఏర్పాటు చేయాలని, దీంతో వనపర్తి లోని విద్యార్థులకు వ్యాపారస్తులకు ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుంచి ఆయా మండల కేంద్రాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు. పెబ్బేరు నుంచి కొల్లాపూర్ వయా యాపర్ల గుమ్మడం, గుమ్మడం తండా, చిన్న గుమ్మడం కలుపుతూ ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరిన ఎమ్మెల్యే, వనపర్తి నుంచి వయా మానాజిపేట్ మహబూబ్నగర్కు నాలుగు ట్రిప్పులు అదనంగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. వనపర్తి - పెద్దమందడి మండల కేంద్రానికి షటిల్ బస్ ఏర్పాటు చేసి రోజు పది ట్రిప్పులు తిరిగేలా చూడాలన్నారు. వనపర్తి జిల్లా... రోడ్డు ట్రాన్స్పోర్ట్ కార్యాలయానికి (ఆర్ టీ ఓ) నూతన భవన నిర్మాణం కోసం అప్పయ్యపల్లి దగ్గర కేటాయించిన స్థలంలో వెంటనే కార్యాలయ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా వనపర్తి, పెబ్బేరు పట్టణాల్లోని ఆర్టీసీ బస్టాండ్లలో నిర్మించనున్న సీసీ బెడ్ లకు సంబంధించి వనపర్తి బస్టాండ్ కు 2.50 కోట్లు మంజూరు అయి ఉన్నాయని, అదేవిధంగా పెబ్బేరు బస్టాండ్ లోని సీసీ బెడ్ నిర్మాణానికి రూ. 1. 20 కోట్ల రూపాయలు మంజూరై ఉన్నాయని వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చెంగల గురునాథం నీ పరామర్శించిన. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ





జూలూరుపాడు, మార్చి 26, ( పొలిటికల్ పవర్ ప్రతినిధి) (మందా లక్ష్మీనారాయణ ): మండల పరిధిలో ఉన్న కాకర్ల గ్రామానికి చెందిన చెంగల గురునాథం నీ గురువారం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని కాకర్ల గ్రామానికి విచ్చేసి సందర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి ఎం ఆర్ పి ఎస్ అండగా ఉంటుందని హామి ఇచ్చి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ తొలి తరం నాయకులు మండలంలో ఉద్యమాన్ని నడిపించిన మోదుగు ఆదాం, ప్రభాకర్, వేల్పుల నరసింహారావు, మిరియాల ఫ్రాన్సిస్, కిన్నెర దేవయ్య తో పాటు ఎం ఆర్ పి ఎస్ నాయకులు కొత్తపల్లి సోమయ్య, ఏపూరి వెంకటేశ్వర్లు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు తగరం నరసింహారావు, మండల అధ్యక్షులు దెబ్బెందుల సాయి కుమార్, వేల్పుల భాస్కర్, ఖమ్మం జిల్లా నాయకులు తూరుగంటి అంజయ్య, దేపంగి రమణయ్య, మంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పొలిటికల్ పవర్

శుక్రవారం 27-3-2026

# తరతారాలుగా శ్రీ రాముడే ఈ దేశాన్నికి ఆదర్శం

**- శ్రీరాముడి జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**- పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా**



పొలిటికల్ పవర్ తెలుగు దీనపత్రిక వనపర్తి జిల్లా బ్యూరో 26 మర్చి 2026: రామాయణంలో రాముడి ప్రాముఖ్యత అత్యంత కీలకమైనది. రాముడు కేవలం ఒక పాత్ర కాదు, ఆ ఇతిహాసానికి ఆత్మ వంటి వాడు. వాల్మీకి రామాయణంలో రాముడి పాత్ర యొక్క ప్రాముఖ్యత ధర్మానికి సజీవ రూపం. కష్టాల్లో ఉన్నప్పుడు కూడా సత్యం మరియు ధర్మం తప్పకుండా ప్రవర్తించడం రాముడి ప్రధాన లక్షణం. ఆదర్శ పురుషుడురాముడు ఆదర్శ కుమారుడిగా, ఆదర్శ సోదరుడిగా, ఆదర్శ భర్తగా మరియు ఆదర్శ రాజ్యాధినేతగా నిలిచాడు.ఆదర్శ పురుషుడు శ్రీరాముడు జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. కైకేయి మాట మేరకు రాజ్యాన్ని వదిలి అడవికి వెళ్లడం ఆయన త్యాగానికి, పితృభక్తికి నిదర్శనం అన్నారు. రాముడు తన ప్రజలను పిల్లల్లా చూసుకున్నాడు. ఆయన పాలనలో న్యాయం, నైతికత, శాంతి వర్ధిల్లాయి. 'రామరాజ్యం' అంటే ఆదర్శవంతమైన సుపరిపాలనకు సంకేతం. రాముడు మనిషిగా జీవించి, ప్రేమాభిమానాలను ఎలా పంచాలో, కష్టాలను ఎలా ఎదుర్కోవాలో తన జీవితం ద్వారా చూపించాడు అన్నారు. రాముడు తన 'కోదండం' అనే విల్లుతో దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేశాడు. ఇది ఆయన ధైర్యసాహసాలకు ప్రతీక. లోక కళ్యాణం కోసం, రావణాసుర సంహారం కోసం ఆయన అవతరించాడు. సంక్షిప్తంగా చెప్పాలంటే, రాముడు రామాయణంలో ధర్మాన్ని నిలబెట్టే మూలా స్థంభం, నైతిక విలువలతో కుడినా అధర్షవంతమైన జీవితం శ్రీరామచంద్రుడు అన్నారు. శ్రీరామ నవమి సందర్భముగా రాముడి జీవితాన్ని మనందరం స్పూర్తి గా తిసుకోవాలి అని వారు అన్నారు. రాష్ట్ర ప్రజలకు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుసా శంకర్ గౌడ్ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.

# "మన ఊరు -- మన బడి"లో పెయింట్ వర్క్ అక్రమాలు? కార్మికులకు జీతాలు బకాయి ఆరోపణలు

పొలిటికల్ పవర్ న్యూస్, కొమురంభీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి : జాడే శ్రీనివాస్ మర్చి,26 :ఆసిఫాబాద్ జిల్లాలో "మన ఊరు -- మన బడి / అమ్మ ఆదర్శ పాఠశాల" పథకం కింద 2025లో చేపట్టిన పాఠశాలల పెయింట్ వర్క్ పనులపై తీవ్ర అక్రమాల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సిర్పూర్ (టి) మండలంలో 17 పాఠశాలలు, ఆసిఫాబాద్ మండలంలో 5 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని మెజర్‌మెంట్ బుక్ (ఎంబీ) రికార్డులు ఆన్‌లైన్‌లో నమోదు చేసినప్పటికీ,ఆ ప్రక్రియలో పారదర్శకత లోపించిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.సంబంధిత అధికారుల బదులు తృతీయ పక్షం ద్వారా ఎంబీ రికార్డులు నమోదు చేయబడ్డాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనేక చోట్ల భౌతిక పరిశీలన (ఫిజికల్ వెరిఫికేషన్) లేకుండానే రికార్డులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగే అవకాశముందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక ఈ పనులను నిర్వహించిన "అవేలి గ్రూపులో అఫ్ కంపెనీ" సంస్థపై కార్మికులు కూడా తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. సంస్థలో పనిచేసిన సిబ్బందికి జీతాలు,టీఏ బిల్లులు ఇప్పటివరకు చెల్లించలేదని వారు తెలిపారు. సెప్టెంబర్ నెలకు సంబంధించిన ?18,000 జీతం, అలాగే జూన్ నుంచి సెప్టెంబర్ వరకు ?15,700 టీఏ బిల్లులు బకాయిగా ఉన్నాయని పేర్కొన్నారు. పలుమార్లు కంపెనీ హెడ్ ఆఫీస్‌ను సంప్రదించినప్పటికీ స్పందన లేకపోయిందని బాధితులు వాపోతున్నారు. అదేవిధంగా,సిర్పూర్ (టి) మండలంలోని కొన్ని పాఠశాలల్లో స్థానిక కార్మికులతో పనులు చేయించుకుని వారికి పారితోషికం చెల్లించకుండా కాంట్రాక్టర్ పరారైనట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎంబి రికార్డులు నమోదు చేసుకుని, భౌతిక పరిశీలన లేకుండానే చెల్లింపులు పొందినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాల వల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాధితులు జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ జరిపించి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే తమకు రావలసిన బకాయిలను చెల్లింపజేయాలని డిమాండ్ చేస్తున్నారు.

బాధితులు: గోలేటి నాగేష్ (అవేలి కంపెనీ బాధ్యుడు)

జాడి నరేష్ (లోకల్ లేబర్ మస్టర్)

# ఆడపిల్లకు అన్యాయం అడిగితే అక్రమ కేసులా

**- ప్రశ్నించే గొంతుకులపై ఎమ్మెల్యే భారీ కుట్ర - అక్రమ అరెస్టులకు నిరసనగా వేలాదిమంది పోలీసు స్టేషన్ ముట్టడి - బేషరతుగా నాయకులను విడుదల చేయాలని డిమాండ్ - పోలీసుల తీరుపై సర్వత్రా నిరసన - రాజకీయ, విద్యార్థి, మహిళా, ప్రజా సంఘాల మద్దతు**





పొలిటికల్ పవర్ తెలుగు దీనపత్రిక వనపర్తి జిల్లా బ్యూరో 26 మర్చి 2026: అక్షర స్కూల్ లో మైనారిటీ బాలికపై సోమవారం రోజు జరిగిన అత్యాచారాన్ని ప్రశ్నించడానికి వెళ్ళిన నాయకులు నందిమల్ల అశోక్, చీర్ల చందర్, మెకానిక్ శ్రీను మరో 6మందిపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ పోలీస్ స్టేషన్ ముందు మెరుపు ధర్నా నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యములో అక్రమంగా అరెస్టు చేసిన నాయకుల్ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఆడపిల్లపై అత్యాచారం చేసిన నిందితున్ని యాజమాన్యాన్ని కాపాడాలని ఎం.ఎల్.ఏ చేసిన భారీ కుట్రలో బాగంగా నాయకులను అరెస్ట్ చేశారని వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వపరంగా బాధిత బాలికకు,కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షములో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమంచేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజశేఖర్ గౌడ్, పెద్దిరాజు, కాగితాల లక్ష్మీనారాయణ, ఉంగ్లం తిరుమల్ మున్సిపల్ కౌన్సిలర్లు మురళి సాగర్ శ్రీకర్ గౌడ్ చింటూ సమద్ స్టార్ రహీం, ధర్మ నాయక్, హేమంత్ ముదిరాజ్, జోహార్ హుస్సేన్, సూర్యవంశం గిరి, యుగంధర్ రెడ్డి, చిట్యాల రాము, సిపిఎం నాయకులు పరమేశ్వరా చారి, సిపిఐ నాయకులు గోపాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నిమిది ఏండ్ల పాఠశాల ప్రయాణం.. వెలకట్టలేని స్నేహాలు.. కన్నతండ్రిలా విద్యాబుద్ధులు నేర్పిన గురువులు


**- ఇవన్నీ ఒక ఎత్తైతే, ఇప్పుడు ఆ గడప దాటి వెళ్తున్నామన్న బాధ మరో ఎత్తు**





పొలిటికల్ పవర్ బషీర్ కామారెడ్డి జిల్లా స్టాఫ్ బ్యూరో : డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో గురువారం రోజున జరిగిన 8వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం అత్యంత భావోద్వేగాల మధ్య జరిగింది.?7వ తరగతి విద్యార్థులు 8వ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఈ వీడ్కోలు సమావేశం కేవలం వేడుకగానే కాకుండా ఆత్మీయ కలయికగా మారింది. పాఠశాల ప్రాంగణంలో గడిపిన ప్రతి క్షణం విద్యార్థుల కళ్లముందు కదలాడాయి. తమను జీవితాలను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల పాదాలకు నమస్కరిస్తూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నప్పుడు పలువురి కళ్ళు చెమర్చాయి. ఉపాధ్యాయులు నేర్పిన పాఠాలు తమ జీవితాలకు వెలుగునిస్తాయంటూ విద్యార్థులు ఉద్వేగంగా ప్రసంగించారు. ఈ వీడ్కోలు సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, లింబూర్ గ్రామ సర్పంచ్ సుజాత శివారెడ్డి,పి ఆర్ టి యు మండల ఉపాధ్యాయులు సునీల్, ప్రధాన ఉపాధ్యాయులు మరోతి,పాఠశాలలో ఉపాధ్యాయులు కాశిరాం, శంకర్, శ్రీ రంగకుమార్, చంద్రకాంత్, సాయిలు, వెంకటేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# మరో ఉగాది సేవా పురస్కారం 2026 కు ఎన్నికైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి

హైదరాబాద్ కు చెందిన మనం ఫౌండేషన్ వారు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని తెలుగు రాష్ట్రాలలో వైభవంగా జరుపుకొన్న సందర్భంగా ఉగాదిని పురస్కరించుకొని,వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారికి ఉగాది పురస్కారంతో ఘనంగా సత్కరిస్తున్న కార్యక్రమంలో భాగంగా గత మూడు దశాబ్దాలుగా నిరంతర సేవలు కొనసాగిస్తున్నందున ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారికి హైదరాబాద్ కు చెందిన మనం ఫౌండేషన్ వారు డాక్టర్ కడప గండ్ల చక్రవర్తి వాట్సాప్ ద్వారా పంపిన ధ్రువీకరణ పత్రము బుధవారము బి యస్ నారాయణరెడ్డి అందుకున్నారు. ఈ ఆహ్వాన పత్రికలో ఈనెల 31న మంగళవారం మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ హైదరాబాద్ లోని రవీంద్ర భారతి ఒకటవ అంత నందు ఉదయం 9 గంటల నుంచి నిర్వహించే సాహితీ సాంస్కృతిక ఉత్సవాలలో పాల్గొని ఉగాది పురస్కారమును స్వీకరించాల్సి ఉందని డాక్టర్ కడప కండ్ల చక్రవర్తి స్వచ్ఛందంగా చేస్తున్న సేవలకు గాను ఎన్నో స్వచ్ఛంద సంస్థల ద్వారా అవార్డ్స్ అందుకోవడం జరిగింది. సుదూర దూరములో ఉన్న ఎన్జీవోలు మనమల్ని మనం చేస్తున్న సేవలను గుర్తించి అందిస్తున్నందులకు మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ కడప గండ్ల చక్రవర్తి కి ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు అదేవిధంగా ఉగాది సేవా పురస్కారం పొందుతున్నందుకు స్నేహితులు గిద్దలూరు బద్వేల్ తాలూకా ప్రజలు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు అభినందనలు తెలియచేశారని బి యస్ నారాయణరెడ్డి తెలిపారు.

# వనపర్తి ఒక ప్రైవేట్ పాఠశాల లో మూడవ తరగతి విద్యార్థినిపై అఘాయిత్యం చేసిన నిందితుడిని పట్టుకుని శిక్షించాలి

**- ఆ పాఠశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి**


**- రాష్ట్రంలో పెట్టిన దిశ చట్టం ఎక్కడ పోయింది**



పొలిటికల్ పవర్ తెలుగు దీనపత్రిక వనపర్తి జిల్లా బ్యూరో 26 మర్చి 2026: దిశా పై అఘాయిత్యం చేసి చంపిన వాళ్లను చంపినట్లే చిన్నపిల్లలను అఘాయిత్యం చేస్తే అదే చట్టం ఉపయోగించాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిన్నపిల్లపై అఘయిత్యం చేస్తే, దాన్ని మరుగునపరచాలని చూసిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని, అది దాచి పెట్టడానికి మూడు రోజులుగా ప్రయత్నం చేసిన పాఠశాల యజమాన్యంపై కేసులు పెట్టాలని, బాధితుడు అగ్రవర్ణాలకు సంబంధించిన వారు కాబట్టి పైనుండి వత్తిళ్లు వస్తున్నాయని, వాటికి లొంగితే వనపర్తి లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఏకమవుతారని, అరెస్టు చేసింది మైనార్టీలను, బీసీలను, తప్పు చేసిన అగ్రవర్ణాల పాఠశాల కాబట్టి వారిని కాకుండా బాధితులపై, వారి వెంట వచ్చిన వారిపై కేసు పెట్టడం సరికాదని, ఇలాంటి సంఘటన జరిగినప్పుడు ఎవరికైనా కోపాలు వస్తాయని, వనపర్తి లో ఉన్నది మనుషులేనని దాన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నామని వారు తెలిపారు. దాంట్లో తప్పొప్పులు విచారించిన తర్వాతనే చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. తప్ప పై నుండి వచ్చిన ఒత్తిడిలకు లొంగకూడదని, వ్యక్తిగత కక్షలతో కొందరిపై అక్రమ కేసులు పెట్టడాన్ని కూడా వ్యతిరేకిస్తున్నామని వెంటనే జిల్లా కలెక్టర్ ఎస్పీ కల్పించుకొని అరెస్టు చేసిన వారిని వదిలి పెట్టాలని నిందితులను పట్టుకొని శిక్షించాలని వారు కోరారు. ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నామని వారు అన్నారు. వెంటనే అరెస్టు చేసిన వారిని వదిలిపెట్టాలని డిమాండ్ చేస్తున్నామని వారు హెచ్చరించారు.

# నకిలీ విలేఖరులతో సీనియర్ల పరిస్థితి అగమ్య గోచరం...

## - ఏగల్లీలో వెతికిన అందందే దర్శనమిస్తుండ్రు..
## - 3 వేలతో ఐడెంటి కార్డులు లోగో.. లక్షల్లో వసూలు..




– శేరిలింగంపల్లి మార్చి 26 పొలిటికల్ పవర్ న్యూస్ ప్రతినిధి ఎందెందు వెతికినా అందందే కలరు నకిలీ విలేఖరులు. నీతికి నిబద్ధతతో కూడిన వార్తలు రాస్తే అలాంటి వాటికి వ్యతిరేకంగా 2000 లేదా 3000 ఇచ్చి గుర్తింపు కార్డులు తెచ్చుకొని మేము అసలైన జర్నలిస్టులమని చెప్పుకోవడంతో సంవత్సరాల తరబడి పని చేస్తూ సరస్వతీ మాతను నమ్ముకున్న పాత్రికేయులు అడుగంటి పోతున్నారు. కనీసం వారికి ఆర్.ఎన్.ఐ సర్టిఫికెట్ అంటే కూడా తెలియని దుస్థితిలో ఉన్నారు. ఇలాంటి వారిని కొన్ని పేపర్ల యజమానులు జాయిన్ చేసుకొని ఇలాంటి దందాలకు దిగుతున్నారు. కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు పోలీస్ యంత్రాంగం నిఘా ఉంచాలని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం చాలా ఉంది. 15 నుండి 30 వేల వరకు అక్రిడియేషన్ కార్డులను తీసుకొని వసూల్ రాజాలుగా తయారయ్యారు. గ్రూపులుగా ఏర్పడి ఎమ్మార్వో జిహెచ్ఎంసి కార్యాలయాలలో పనిచేస్తున్న ఏసీపి.చైన్మెన్లు. టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కొమ్ముకై విచ్చలవిడిగా వసూలు చేసుకుని నియోజకవర్గాలను ప్రజలను పట్టిపీడిస్తున్న వారి దగ్గర అక్రిడియేషన్లు పెట్టుకుని ఇలాంటి దందాలకు దిగి సీనియర్ జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం. ప్రతి విలేకరి దగ్గర పేపర్ కు సంబంధించిన ఆర్ఎన్ఐ సర్టిఫికేట్ ఉందా లేదా తెలుసుకోవాల్సిన అవసరం చాలా ఉంది. అలాంటి కాపీని వెంబడి ఉంచుకోవాలని అలాంటి కాపీ లేనప్పుడు డూప్లికేట్ విలేకరని గుర్తుంచుకోవాలి. పత్రికా భాషలో వార్త విధానాల్లో ఎలా ఉంటాయి? ఎలా రాయాలి వాటిని ఎంక్వైరీ పోలీస్ సిబ్బంది చేయాల్సిన అవసరం చాలా ఉంది. సమాజాన్ని కాపాడే విలేకరులను అనగదొక్కుతున్నారు. కనీసం జర్నలిజంలో 20 లేదా 30 సంవత్సరాల అనుభవం ఉన్న వారిని పోలీసులు. సైబరాబాద్ సీపీలు. ఉన్నతాధికారులు. గుర్తించవలసిన అవసరం ఉంది. అప్పుడే నిజమైన విలేకరు ఎవరో తెలిసిపోతుంది. ముఖ్యంగా ఆర్ఎన్ఐ సర్టిఫికెట్ ఉండాలి. అక్రిడేషన్ కార్డు ఎవరికైనా ఇస్తారు డబ్బులు పెట్టి కొనుగోలు చేస్తే ఇస్తున్నారు. అంగట్లో అక్రిడేషన్ కార్డు సరుకులా మారిపోయింది. ఇలాంటి వారికి బుద్ధి చెప్పడానికి యంత్రాంగం సిద్ధం కావాల్సిన అవసరం చాలా ఉంది. పనులు చేసుకోలేక ఇలాంటి దందాలకు దిగే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. పోలీసులు గుర్తించాల్సింది ఒక్కటే ఆర్ఎన్ఐ సర్టిఫికెట్ ఉండాలి. అది ప్రతి విలేకరి బ్యాగులు కనిపించాలి. అది గుర్తించిన వాళ్లే నిజమైన పోలీసులుగా భావించవచ్చు. అక్కడ శాశ్వతమైనది కాదు డబ్బులు పెట్టి కొనుగోలు చేసుకుంటున్నారు. నిజమైన విలేకరులకు న్యాయం చేస్తారని మా ఆవేదన.

# పద్మశ్రీ" మంద కృష్ణ మాదిగ కలిసిన సుజాతనగర్ మాదిగ ఐక్యవేదిక నాయకులు





జూలూరుపాడు మార్చి26:( పొలిటికల్ పవర్‌లిప్రతినిధి ( లక్ష్మీనారాయణ ) : వివిధ కార్యాచరణలో భాగంగా గురువారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ గారు ( కాకర్ల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చంగల గురునాథం గారిని పరామర్శించేందుకు వచ్చిన సందర్భంలో మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండలం నాయకులు కృష్ణన్న గారిని మర్యాదపూర్వకంగా కలిశారు), సుజాతనగర్ మండల ప్రాంతంలో రాఘవాపురం. సింగభూపాలెం గ్రామాలలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాలను త్వరలో ప్రారంభోత్సవం చేయుటకు ముఖ్యఅతిథిగా రావాలని కోరారు, ఈ సందర్భంగా పూలబోకై అందించి శాలువాతో సత్కరించారు, సానుకూలంగా స్పందించిన ఆయన విగ్రహాల ప్రారంభోత్సవానికి తప్పకుండా వస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, హామీ ఇవ్వడం ఎంతో సంతోషకరమని ఐక్యవేదిక నాయకులు తెలిపారు.

# పదమూడేళ్లుగా పాత జీతాలే... సహనానికి చెక్ పెట్టిన సహకార బ్యాంకు ఉద్యోగులు

## - జీతాల పెంపు కోసం నిరసనలు - అవసరమైతే సమ్మెకు సిద్ధమని హెచ్చరిక



తిరుపతి, మార్చి 26(పొలిటికల్ పవర్) :తిరుపతి సహకార బ్యాంకు ఉద్యోగులు పదమూడేళ్లుగా పాత జీతభత్యాలతోనే జీవనం సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 2010 వేతన సవరణను 2013లో అమలు చేసినప్పటి నుండి ఇప్పటి వరకు అదే వేతన విధానాన్ని అనుసరిస్తూ చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషిస్తున్నామని ఉద్యోగులు తెలిపారు. ఈ మధ్యకాలంలో రాష్ట్రంలో మూడు ప్రభుత్వాలు మారగా, ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పటికే రెండు కొత్త వేతన సవరణలను పొందడంతో పాటు మూడవ సవరణ కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్న పరిస్థితిలో, సహకార బ్యాంకు ఉద్యోగులు మాత్రం ఇంకా 2015 వేతన సవరణకు కూడా నోచుకోలేదని పేర్కొన్నారు. బ్యాంకు ప్రతి ఏడాది లాభాలను ఆర్జిస్తున్నప్పటికీ ఉద్యోగులకు తగిన వేతనాలు ఇవ్వకపోవడం అన్యాయమని ఉద్యోగులు విమర్శించారు. జీతాల పెంపు కోసం ఇప్పటికే పలుమార్లు బ్యాంకు యాజమాన్యం మరియు రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేసినా ఎలాంటి స్పందన లేకపోయిందని తెలిపారు. అందువల్ల వెంటనే 2015 వేతన సవరణను అమలు చేసి, జీతభత్యాలను పెంచి బకాయిలను చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. తమ నిరసనలో భాగంగా బ్యాంకు ఖాతాదారులకు ఇబ్బంది కలగకుండా పరిమిత సిబ్బందితో సేవలను కొనసాగిస్తూ, పాలకవర్గంపై సహాయ నిరాకరణతో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తమకు న్యాయం జరగకపోతే, తప్పనిసరి పరిస్థితుల్లో జీతాల పెంపు కోసం పూర్తి స్థాయి సమ్మెకు దిగడానికి కూడా వెనుకాడబోమని ఉద్యోగులు స్పష్టం చేశారు.

# 13 మంది సజీవ దహనం – ప్రభుత్వ ఘోర వైఫల్యం

## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్




కడప, మార్చి 26,(పొలిటికల్ పవర్) : మార్కాపురం జిల్లా రాయవరం వద్దప్రైవేట్‌బస్సు, టిప్పర్ ఢీకొన్న దుర్ఘటనలోసుమారు 15 మంది సజీవ దహనం కావడం అత్యంత బాధాకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. కడపలోని తన కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు సానుభూతి తెలియజేశారు. రాష్ట్రంలో తరచూ ఘోర రోడ్డు ప్రమాదాల నివారణలో రాష్ట్ర ప్రభుత్వంకూడా ఘోరంగా వైఫల్యం చెందిన ట్లు ఆవేదన వ్యక్తం చేశారు. 15మంది నిండు ప్రాణాలు సజీవ దహనం కావడం మానవతప్పిదమేనన్నారు. ప్రమాదానికి గురైన బస్సు ముందుగా ఎర్రగొండపాలెం వద్ద మరమ్మతులు చేసినట్లు ప్రయాణికులు తెలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ కండిషన్ లేని సదరు బస్సు ను రాష్ట్ర ప్రభుత్వం అనుమతించడం ప్రయాణికులకు శాపంగా మారిందన్నారు. రాష్ట్రంలో తరచూ ఘోర రోడ్డు ప్రమాదాలు, బస్సు దగ్ధం ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. ఘోర రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపకపోవడన్ని ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మొద్దు నిదుర లేవాలన్నారు. మృతుల కుటుంబాలు , బాధితులకు సత్వర న్యాయం చేయాలని కోరారు. సకాలంలో మెరుగైన సేవలు అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.

# పేదల ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలి

## – జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్




అనకాపల్లి.మార్చ్ 26(పొలిటికల్ పవర్) : ప్రజల ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ కోరారు. గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (బ్యాంకర్ల సమావేశం) జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ముందుగా గత సమావేశంలో జరిగిన అంశాలను,వాటి ఫలితాలను ఎల్డిఎమ్ సత్యనారాయణ అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల ఆర్థిక అభ్యున్నతికి కోసం చేస్తున్న పథకాలకు అనుగుణంగా ఔత్సాహికులకు రుణ సదుపాయం కల్పిం చాలని అన్నారు. విద్యా రుణాలు, ఎం ఎస్ ఎం ఈ లకు,పి ఎం సూర్య ఘర్ పథకాలకు,వ్యవసాయ రుణాలు,ఇన్వెస్ట్మెంట్ క్రెడిట్ కింద విరివిగా రుణాలు అందించాలని బ్యాంకర్లకు సూచించారు. రుణాలు అందించడంలో అన్ని బ్యాంకులు లక్ష్యాలు సాధించాలన్నారు. సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేయాలని అన్నారు. అధికారులు, ఎస్ హెచ్ జి మహిళలు,బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి రుణాల మంజూరులో సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్య రుణాల పట్ల విద్యార్థులలో అవగాహన కలిగించిప్రోత్సహించాలన్నారు. పి ఎం సూర్య ఘర్ రుణాలను పెంచాలని, తద్వారా సోలార్ విద్యుత్ వినియోగం పట్ల ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు. వ్యవసాయ రుణాల మంజూరు మరియు రెన్యువల్ సమయాలలో రీ సర్వే వలన ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. జిల్లాలో నాబార్డ్ (నాబార్డ్ ) యొక్క పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (పి ఎల్ పి ) వార్షిక ప్రణాళిక పుస్తకాన్ని(2026-27) ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు,లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ,డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచీదేవి,పలు బ్యాంకుల మేనేజర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విదేశీ ఇంధనాలపై ఆధారాన్ని తగ్గించాలంటే...

## సమగ్ర వ్యూహం అవసరం

కడప మార్చి 26 (పొలిటికల్ పవర్) : ప్రపంచవ్యాప్తంగా పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ వంటి ఇంధనాల ధరలు మారుతూ ఉండటం, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులు అస్థిరంగా ఉండటం వంటి కారణాలతో భారతదేశం విదేశీ ఇంధనాలపై అధికంగా ఆధారపడటం పెద్ద సవాలుగా మారింది. ప్రస్తుతం దేశ అవసరాలలో పెద్ద భాగం దిగుమతుల ద్వారానే నెరవేరుతుండటంతో, ధరల పెరుగుదల నేరుగా ప్రజలపై మరియు ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో స్వదేశీ శక్తి వనరుల అభివృద్ధి అత్యవసరమైంది. ముఖ్యంగా సౌరశక్తి, గాలిశక్తి, జలవిద్యుత్ వంటి పునరుత్పాదక శక్తి వనరులను విస్తృతంగా వినియోగించడం ద్వారా దిగుమతులపై ఆధారాన్ని తగ్గించుకోవచ్చు. భారతదేశం ఇప్పటికే సౌరశక్తి ఉత్పత్తిలో వేగంగా ముందుకు సాగుతున్నప్పటికీ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సమానంగా ఈ వనరుల వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యుత్ వాహనాల ప్రోత్సాహం, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, బయోఫ్యూయెల్స్ వినియోగం వంటి చర్యలు కీలకంగా మారుతున్నాయి. వ్యవసాయ అవశేషాల నుంచి బయోఇంధనాల ఉత్పత్తి చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం కల్పించడంతో పాటు కాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు వంటగ్యాస్ అవసరాలను తగ్గించడంలో సహాయపడుతుంది. అదే సమయంలో పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థను బలోపేతం చేయడం, ఇంధనాన్ని ఆదా చేసే సాంకేతిక పరికరాల వినియోగం పెంచడం ద్వారా శక్తి వినియోగాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చు. అంతేకాకుండా వ్యూహాత్మక ఇంధన నిల్వలను పెంచడం, దేశీయ పరిశోధన మరియు అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించవచ్చు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా కూడా ఈ మార్పులు అత్యంత అవసరం. ఫాసిల్ ఫ్యూయెల్స్ వినియోగం వల్ల కార్బన్ ఉద్గారాలు పెరిగి వాతావరణ మార్పులకు దారితీస్తున్నాయి. పునరుత్పాదక శక్తి వనరుల వినియోగం పెంచడం ద్వారా గాలి కాలుష్యం తగ్గి ప్రజల ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. చెట్ల పెంపకం, గ్రీన్ కవరేజ్ విస్తరణ, శక్తి పొదుపు చర్యలు వంటి అంశాలు కూడా పర్యావరణ రక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. “గ్రీన్ ఎనర్జీ” వైపు దేశం మళ్లితే మాత్రమే భవిష్యత్ తరాలకు శుభ్రమైన మరియు సురక్షితమైన వాతావరణాన్ని అందించగలమని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తం మీద, ఆర్థిక అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత సాధిస్తూ, భారతదేశం సమగ్ర శక్తి విధానాన్ని అమలు చేస్తేనే విదేశీ ఇంధనాలపై ఆధారాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు. ఆ దిశగా భారత ప్రభుత్వం చర్యలకు తీసుకోవడం ఎంతైనా అవసరం. నేడు మన భారతదేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ నా మధ్య పచ్చిమాస్యాల జరుగుతున్న యుద్ధం ఒక గుణపాఠంగా నేర్పబడుతున్నదని చెప్పవచ్చు.

# ఆరోగ్యం



## ఎండలో కొబ్బరి బొండాలు తాగుతున్నారా?

### ఇంతటి ప్రమాదకర సమస్యలు వస్తాయని తెలుసా?

ఎండాకాలం వచ్చేసింది. ఉదయం చలి, మధ్యాహ్నం ఎండలు దంచికొడుతున్నాయి. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చాలా మంది మధ్యాహ్నం కొబ్బరి బొండాలు తాగుతారు. అయితే ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన ఎలాంటి ఉపయోగాలు ఉంటాయి?, ఎలాంటి సమస్యలు వస్తాయి అనేది మీకు ఎవరూ చెప్పి ఉండరు. ఈ స్టోరీలో మేము ఆ విషయాలన్నీ మీకోసం వివరించాము. వాటిని పూర్తిగా చదివి, పూర్తి వివరాలు తెలుసుకోండి.

**ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన కలిగే ప్రయోజనాలు**

**శరీరానికి చల్లదనం**

ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన శరీరానికి తక్షణ చల్లదనం అందుతుంది. అలాగే శరీరంలోని వేడిని ఇది తగ్గిస్తుంది. దీని వల్ల శరీరంలోని నీరు త్వరగా ఇంకిపోకుండా ఉంటుంది. అలాగే చాలాసేపు వరకు దాహాన్ని నివారించుకోవచ్చు.

**డీహైడ్రేషన్ బారి నుంచి రక్షిస్తుంది**

కొబ్బరి బోండాల్లో ఎలక్ట్రోలైట్స్, ఇతర ముఖ్యమైన పోషకాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. అలాగే డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. అలాగే ఎండదెబ్బ తగలకుండా రక్షిస్తుంది.

జీర్ణక్రియకు మంచిది కొబ్బరి నీరు జీర్ణక్రియను మెరుగుపరచడానికి, అలాగే మలబద్ధకం సమస్యను తగ్గించడానికి సహాయపడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ సమస్యల నుంచి ఉపశమనం పొందొచ్చు.

రోగనిరోధక శక్తిని పెంచడం కొబ్బరి బొండాలు ఆరోగ్యానికి చాలా మంచిదని వైద్య నిపుణులు చెప్పిన విషయం తెలిసిందే. ఎందుకంటే ఇది విటమిన్లు మరియు ఖనిజాలను కలిగి ఉంటుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే మనం వైరల్ ఇన్ఫెక్షన్స్ బారి నుంచి తప్పించుకోవడానికి ఉపయోగపడుతుంది. చర్మ ఆరోగ్యానికి మంచిది కొబ్బరి నీరు చర్మాన్ని తేమగా ఉంచడానికి మరియు మొటిమలను నివారించడానికి సహాయపడుతుంది. అందుకే కొబ్బరి నీళ్లు తాగడం వలన శరీరానికి కావాల్సిన తేమ అందుతుంది. అలాగే చర్మం ఆరోగ్యంగా, మృదువుగా, యవ్వనంగా కనిపిస్తుంది.

కొబ్బరి బొండాలు తాగడం వలన కలిగే సమస్యలు: అధిక చక్కెర: కొబ్బరి నీటిలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు దీనిని పరిమితంగా తీసుకోవాలి. ఒకవేళ ఎక్కువగా తీసుకుంటే కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కిడ్నీ సమస్యలు: కొబ్బరి నీటిలో పొటాషియం అధికంగా ఉంటుంది, కాబట్టి కిడ్నీ సమస్యలు ఉన్నవారు దీనిని ఎక్కువగా తీసుకోకూడదు. ఇందులోని పొటాషియం కారణంగా ఆ సమస్యలు ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. కొబ్బరి నీటికి కొంతమందికి అలెర్జీ ప్రతిచర్యలు ఉండవచ్చు. అందుకే కొబ్బరి నీరు అంటే అలర్జీ ఉన్న వ్యక్తులు వాటి జోలికి వెళ్లకపోవడమే మంచిది.

## వెల్లుల్లి పులుసు



ఇప్పుడైతే అన్నంలో కూడా టమాటో సాస్ వేసుకొని తినేస్తున్నారు. దీంతోపాటు రకరకాల ఫ్యాన్సీ, ఫ్యాన్సీ వంటలు చేసుకొని తింటున్నారు. దీని కారణంగా అనారోగ్యం పాలవడంతో పాటు శరీరానికి ఎలాంటి పోషకాలు అందడం లేదు. కానీ మన పూర్వికులు చాలా ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకునే వారు. అందులో ఒకటే వెల్లుల్లి పులుసు. దీనిని చింతపండు పులుసు మాదిరిగానే చేసుకుంటారు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. అలాగే ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ వెల్లుల్లి పులుసును ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో వివరించాము. పూర్తిగా చదివి మీరు కూడా ట్రై చేయండి.

వెల్లుల్లి పులుసు తయారీకి కావలసిన పదార్థాలు: చింతపండు - 50 గ్రాములు వెల్లుల్లి రెబ్బలు - 10-15 ఉల్లిపాయ - 1 (చిన్నది) పచ్చిమిర్చి - 2-3 (మీ రుచికి తగినట్లు) కరివేపాకు - 2 రెబ్బలు ఆవాలు - 1/2 టీస్పూన్ మెంతులు - 1/4 టీస్పూన్ ఇంగువ - చిటికెడు పసుపు - 1/2 టీస్పూన్ కారం పొడి - 1 టీస్పూన్ (మీ రుచికి తగినట్లు) ధనియాల పొడి - 1 టీస్పూన్ ఉప్పు - రుచికి తగినంత నూనె - వేయించడానికి సరిపడా

వెల్లుల్లి పులుసు తయారీ విధానం: ముందుగా చింతపండును వేడి నీటిలో నానబెట్టి, గుజ్జు తీసుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పాన్‌లో నూనె వేసి, ఆవాలు, మెంతులు మరియు ఇంగువ వేయాలి వేసుకొని వేయించుకోవాలి. తర్వాత కరివేపాకు, పచ్చిమిర్చి మరియు ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా వేయించుకోవాలి. ఆ తరువాత ఆ మిశ్రమంలో వెల్లుల్లి రెబ్బలను కూడా వేసి కొద్దిసేపు వేయించుకోవాలి. ఇప్పుడు చింతపండు పులుసు, పసుపు, కారం పొడి, ధనియాల పొడి మరియు ఉప్పు వేసి బాగా కలపాలి. అనంతరం పులుసును కాసేపు ఉడకనివ్వాలి, అది చిక్కబడే వరకు అలానే ఉడకనివ్వాలి. చివరగా కొత్తిమీర తరుగు వేసి దించుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే, మన పూర్వీకుల స్టైల్‌లో వెల్లుల్లి పులుసు సిద్ధమైనట్లే.

తెలుగు వంటలు

## మన పూర్వికులు చేసుకునే ఎండు రొయ్యల కారంపొడి



చాలా మందికి రొయ్యలు అంటే ఇష్టం ఉంటుంది. రొయ్యలతో చేసుకునే వంటలు ఏవైనా చాలా అద్భుతంగా ఉంటుంది. రొయ్య వేపుడు, రొయ్యల పులుసు, రొయ్యల కూర తినడానికి చాలా అద్భుతంగా ఉంటుంది. ఒక్కసారి రొయ్య తింటే ఆ రుచి మళ్ళీ జన్మలో మర్చిపోరు. అంతటి రుచి ఉన్న ఆ రొయ్యలతో కారం పొడి చేసుకుంటారు. దీనిని వేడి వేడి అన్నంలో కలుపుకొని తింటే ఆ రుచి జన్మలో మర్చిపోలేరు. అయితే ఈ ఎండు రొయ్యలతో కారంపొడి ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. ఎండు రొయ్యల కారంపొడి తయారీకి పదార్థాలు: ఎండు రొయ్యలు - 1 కప్పు ఎండు మిరపకాయలు - 10-15 (మీ రుచికి తగినట్లు) ధనియాలు - 2 టేబుల్ స్పూన్లు జీలకర్ర - 1 టేబుల్ స్పూన్ వెల్లుల్లి రెబ్బలు - 5-6 చింతపండు - చిన్న ముక్క ఉప్పు - రుచికి తగినంత నూనె - వేయించడానికి సరిపడా

తయారీ విధానం: ముందుగా ఎండు రొయ్యలను శుభ్రంగా కడిగి, నీరు లేకుండా ఆరబెట్టాలి. ఒక పాన్‌లో కొద్దిగా నూనె వేసి, ఎండు రొయ్యలను దోరగా వేయించుకోవాలి. ఇప్పుడు అదే పాన్‌లో ధనియాలు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, వెల్లుల్లి రెబ్బలను కూడా వేయించుకోవాలి. వేయించుకున్న పదార్థాలన్నిటిని చల్లారనివ్వాలి. చల్లారిన తర్వాత, మిక్సీ జార్‌లో వేయించుకున్న పదార్థాలు, చింతపండు, ఉప్పు వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. అవసరమైతే కొద్దిగా నీరు చేర్చి మెత్తటి పేస్ట్‌లా చేసుకోవచ్చు. ఈ కారంపొడిని వేడి వేడి అన్నంతో నెయ్యి వేసుకుని తింటే చాలా రుచిగా ఉంటుంది.

## పేదవాడి అమృతం..



ఎండాకాలం దాదాపుగా వచ్చేస్తుంది. సమ్మర్ లో వేడి తాపాన్ని తట్టుకునేందుకు చాలామంది కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగుతుంటారు. అయితే దీని వల్ల అనారోగ్యాలకు గురయ్యే వాళ్ల సంఖ్య కూడా పెరుగుతుంది. కాబట్టి మన పూర్వీకుల మాదిరిగా పున్నీళ్లను హాయిగా సమ్మర్ లో ఆస్వాదిస్తే ఆ టేస్ట్ కి స్వర్గంకనబడతది.పున్నీళ్లను అన్నంలో కలిపి తిన్నా, కూల్ డ్రింక్ లా ఎలా తీసుకున్నా అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పున్నీళ్ల అన్నం తినడం వల్ల బాడీలో ఎండ తాపాన్ని తగ్గిస్తుంది, వడదెబ్బ తగలకుండా చూస్తుంది. శరీరంలోని వేడిని తర్వగా తగ్గించే పాతకాలం నాటిపున్నీళ్లని ఎలా చేసుకోవాలి, దీని తయారీకి కావాల్సిన పదార్థాలు ఏంటో ఇక్కడ చూడండి.

పున్నీళ్ల తయారీకి కావాల్సిన పదార్థాలు -గంజినీళ్లు -వాటర్ -ఉప్పు -మిగిలిన చద్దన్నం -ఉల్లిపాయ -పచ్చిమిర్చి -ఊరగాయ. పున్నీళ్ల తయారీ విధానం -ముందుగా అన్నాన్ని గంజి వార్చుకునేలాగా వండుకోవాలి. -గంజినీళ్లను ఓ గిన్నెలోకి వంపుకొని పక్కనపెట్టుకొని పూర్తిగా చల్లారనివ్వాలి. -చల్లారిన తర్వాత గంజికి పట్టే మీగడను తీసివేయాలి. -ఇప్పుడు ఆ గంజిలో 1 గ్లాస్ వాటర్ పోసి మూత పెట్టి కదిలించకుండా 3 రోజులు పక్కన పెట్టేయాలి. -3 రోజుల తర్వాత మూత తీసి చూస్తే గంజి అడుగకు వెళ్లి పైకి తేరుకున్న వాటర్ నే పున్నీళ్లు అంటారు. అడుగున ఉన్న వాన్ని మడ్డి అంటారు దాన్ని వాడుకోకూడదు. పున్నీళ్లను మరో గిన్నెలోకి మెల్లిగా వంపుకోవాలి. -పున్నీళ్లలో రుచికి సరిపడా ఉప్పు వేసుకొని దాన్ని ఆస్వాదించడమే. -అలాగే ఇంట్లో మిగిలిపోయిన అన్నాన్ని కూడా పున్నీళ్లలో వేసి రాత్రంతా ఉంచితే తెల్లవారిన తర్వాత దాన్ని మజ్జిగన్నం తిన్నట్లు తినేయడమే. ఉల్లిపాయ పర్చిమిర్చి లేదా ఊరగాయతో నంజుకుంటూ తినవచ్చు.

## పాత కాలం నాటి పుల్లట్టు



పుల్లట్టు పేరు ఎప్పుడైనా విన్నారా? పూర్వం పల్లెటూర్లలో షాపులలో రూపాయికి నాలుగు పుల్లట్లు ఇస్తుండేవాళ్లు. చాలా చాలా టేస్టీగా ఈ పుల్లట్లు తింటూ ఉంటే ఎన్నైనా అలా పోతూ ఉంటాయి. ప్రస్తుతం సిటీల్లో రోడ్డు పక్కన బండ్లమీద కూడా పుల్లట్లు అమ్ముతున్నారు. ఈ పాతకాలం నాటి పుల్లట్టుని మీరు కూడా మీ ఇంట్లో చేయాలనుకుంటే చాలా సింపుల్ గా చేసుకోవచ్చు. పుల్లట్టు తయారీకి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

పుల్లట్టు తయారీకి కావాల్సిన పదార్థాలు -రేషన్ బియ్యం -పెరుగు -మజ్జిగ -ఉప్పు -జీలకర్ర

పుల్లట్టు తయారీ విధానం -ముందుగా రెండు కప్పుల రేషన్ బియ్యాన్ని శుభ్రంగా కడిగి అందులో 1 కప్పు పెరుగు,అరకప్పు నీళ్లు పోసి బాగా కలిపి కనీసం 3 గంటలు నానబెట్టాలి. -తర్వాత ఈ మొత్తాన్ని మిక్సీ గిన్నెలో వేసి గ్రైండ్ చేసి పిండిని ఓ గిన్నెలో వేసుకోవాలి. పిండి దోశ పిండి కన్నా ఇంకా కొంచెం పలుచగానే ఉండాలి.

-ఇప్పుడు పిండిలో కొంచెం నీళ్లు, రుచికి సరిపడా ఉప్పు, 1 స్పూన్ జీలకర్ర వేసి కలిపి మూతపెట్టి 1 గంటసేపు పక్కనపెట్టుకోండి.

-తర్వాత పిండి పులుస్తుంది. అప్పుడు పెనం మీద దోశలుగా వేసుకోవడమే. అంతే పుల్లట్టు రెడీ. ఒక్క చుక్క ఆయిల్ కూడా వేయకుండానే మందంగా దోశెలు పోసుకోవచ్చు.

APTEL/RNI/2025/65981
పొలిటికల్ పవర్
సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక







# గుండెలు పిండేసిన ప్రియాంక చోప్రా!



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కేవలం వెండితెరపైనే కాదు. నిజ జీవితంలోనూ ఎంతో మందికి స్ఫూర్తినిస్తుంటారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు సామాన్య మధ్యతరగతి ప్రజల గుండెలను పిండేశాయి. సమాజంలో -విజయం- అనే పదానికి ఉన్న అర్థాన్ని ఆమె పూర్తిగా మార్చేసారు. ప్రతిరోజూ తమ ఇష్టం లేని పనిని కూడా బాధ్యత కోసం చేసేవారే అసలైన విజేతలని కొనియాడారు. -చాలా మందికి తాము చేసే ఉద్యోగాలంటే ఇష్టం ఉండదు. కానీ తమ కుటుంబాలను పోషించుకోవడానికి, పిల్లల భవిష్యత్తు కోసం, కడుపు నింపుకోవడం కోసం వారు ప్రతిరోజూ ఆ ఇష్టం లేని పనులకే వెళుతుంటారు. అలాంటి వారు పడే కష్టం, వారు చూపే అంకితభావం నా దృష్టిలో అత్యంత గొప్ప విజయం అని పేర్కొన్నారు. కేవలం లక్ష్యాలను సాధించే వారు మాత్రమే విజేతలు కాదు. కడుపు నింపుకోవడానికి బాధ్యతలను మోసేవారు కూడా వీరులే అని పీసీ అభిప్రాయపడ్డారు. సాధారణంగా సెలబ్రిటీలు -మీకు నచ్చిన పనినే చేయండి.. అప్పుడే విజయం వస్తుంది- అని చెబుతుంటారు. కానీ ప్రియాంక మాత్రం చాలా మంది వాస్తవ జీవితాన్ని ప్రస్తావించారు. -ప్రతి ఒక్కరికీ తమకు నచ్చిన పని చేసే అవకాశం దొరకదు. ఇష్టం లేకపోయినా ముఖంపై చిరునవ్వుతో బాధ్యతను నెరవేర్చే వ్యక్తిలో ఉండే ఆత్మస్థైర్యం సామాన్యమైంది కాదు. ఆ పట్టుదలే వారిని నా దృష్టిలో ఒక సూపర్ హీరోని చేస్తుంది- అని చెప్పుకొచ్చారు. ఇప్పుడీ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ ఒత్తిడిలో ఉన్న యువత, ప్రియాంక మాటలతో ఎంతో ఊరట పొందుతున్నారు. ఒక స్టార్ హోదాలో ఉండి కూడా సామాన్యుల కష్టాలను, వారి జీవన పోరాటాన్ని ఇంత సున్నితంగా అర్థం చేసుకోవడం ప్రియాంకలోని మానవత్వాన్ని చాటి చెబుతోందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ప్రియాంక చోప్రా చేసిన వ్యాఖ్యలు సక్సెస్ అనే మాటకు ఒక కొత్త నిర్వచనాన్ని ఇచ్చింది.

కెరీర్ లో ఎత్తుపల్లాలను చూసి కుంగిపోకుండా? కుటుంబాన్ని కాపాడుకోవడమే అతిపెద్ద లక్ష్యంగా పెట్టుకుని పోరాడే ప్రతి సామాన్యుడికి ఆమె మాటలు ఒక పెద్ద సెల్యూట్ లా నిలిచాయి. వెండితెరపై మెరిసే తారల వెనుక ఉండే గ్లామర్ కంటే, సామాన్యుడి చెమటలో ఉండే నిబద్ధతే మిన్న అని ఆమె నిరూపించారు. అందుకు గ్లోబల్ బ్యూటీకి హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. ప్రస్తుతం ప్రియాంక చోప్రా తెలుగు సినిమా -వారణాసి-లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో సూపర్ స్టార్ మహేష్ కు జోడీగా నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ కోసం హైదరాబాద్ టూ అమెరికా తిరుగుతోంది.

# పాటతో అడ్డంగా బుక్కైనా శ్రుతిహాసన్!

శ్రుతి హాసన్- మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ మధ్య ఉన్న స్నేహం గురించి చాలా తక్కువ మందికి తెలుసు. వీరిద్దరూ చిన్నప్పుడు చెన్నైలోని ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో శ్రుతి హాసన్ తన స్కూల్ రోజులను గుర్తు చేసుకుంటూ దుల్కర్ తనను సోంబీ అని పిలుస్తూ ఎలా ఆటపట్టించేవాడో గుర్తు చేసుకుంది. శ్రుతి హాసన్ కు చిన్నప్పటి నుండి సంగీతంపై అమితమైన ఆసక్తి. దీంతో స్కూల్ రోజుల్లో ఒకసారి స్టేజ్ మీద ఆమె -సోంబీ- ఒక పాపులర్ సాంగ్‌ను పాడారు. ఆ పాట పాడే క్రమంలో ఆమె పలికించిన హావభావాలు, ఆ గొంతులో ఉన్న తీవ్రత చూసి స్కూల్ ఫ్రెండ్స్ అందరూ ఆశ్చర్యపోయారు. అప్పటి నుండి దుల్కర్ సల్మాన్ ఆమెను ఆటపట్టించడానికి -సోంబీ- అనే నిక్ నేమ్ పెట్టేశాడట. -నేను ఆ పాటను ఎంతో ఇష్టపడి పాడాను. కానీ దుల్కర్ మాత్రం నన్ను చూసి నువ్వు నిజంగానే సోంబీలా ఉన్నావు అంటూ ఏడిపించేవాడు. స్కూల్ కారిడార్లలో నన్ను చూసినప్పుడల్లా -సోంబీ.. సోంబీ- అని పిలిచేవాడు.

అలా ఆ ఒక్క పాటతో నేను మా స్కూల్ బ్యాచ్ మొత్తానికి సోంబీగా బుక్ అయిపోయాను- అని శ్రుతి నవ్వుతూ చెప్పుకొచ్చారు. ఒక స్టార్ కిడ్ అయి ఉండి కూడా తన పాత జ్ఞాపకాలను ఇంత ఓపెన్‌గా పంచుకోవడం అభిమానులను ఆకట్టుకుంటోంది. దుల్కర్ సల్మాన్ కూడా పలు సందర్భాల్లో శ్రుతి హాసన్ గురించి ప్రస్తావిస్తూ - ఆమె చిన్నప్పటి నుండి చాలా టాలెంటెడ్ అని ఏదైనా పనిని చాలా పట్టుదలగా చేసేదని కొనియాడారు. కేవలం ఆటపట్టించడమే కాకుండా వారిద్దరూ కలిసి స్కూల్ ప్రాజెక్టులలో కూడా పాలుపంచుకునేవారట. ఇప్పుడు ఇద్దరూ పాన్ ఇండియా స్టార్స్‌గా ఎదిగి, వేర్వేరు భాషల్లో రాణిస్తుండటం విశేషం. అయితే



దుల్కర్ సల్మాన్ హీరోగా పవన్ సాదినేని దర్శకత్వంలో -ఆకాశంలో ఒకతార- అనే చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. సాత్విక వీరవల్లి అనే తెలుగు అమ్మాయి హీరోయిన్ గా నటిస్తోంది. ఇదే చిత్రంలో శ్రుతి హాసన్ ఓ కీలక పాత్రలో నటించడం విశేషం. ఇంత వరకూ శ్రుతిహాసన్-దల్కర్ సల్మాన్ ఏ సినిమాలోనూ కలిసి నటించలేదు. ఆ రకంగా -ఆకాశంలో ఒకతార- ఇద్దరికీ తొలి సినిమా అవుతుంది. ప్రస్తుతం శ్రుతి హాసన్ మ్యూజిక్ కంటే నటనకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి పని చేస్తోంది. అయితే మునుపటిలా నటిగా అవకాశాలు అందుకోలేకపోతుంది. కొత్త భామలు రావడం..వారు సక్సస్ అవ్వడంతో రేసులో బాగా వెనుకబడుతోంది. ప్రస్తుతం తెలుగులో -సలార్ 2- ఒక్కటే కమిట్ అయింది. ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కావడానికి ఇంకా సమయం పడుతుంది. అలాగే రిలీజ్ అవ్వడానికి రెండేళ్లు సమయం పడుతుంది. మరి ఈలోగా మరో తెలుగు సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తుందా? అన్నది చూడాలి.

# అన్నయ్య, చిన్న అన్నయ్య.. మెగా బ్రదర్స్ కోసం పవన్ భార్య ఇలా..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదెల ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారారు. రీసెంట్ గా ఇన్‌స్టాగ్రామ్ లో అడుగుపెట్టిన ఆమెకు మెగా అభిమానుల నుంచి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. అకౌంట్ ప్రారంభించిన కొద్ది గంటల్లోనే రెండు లక్షలకు పైగా ఫాలోవర్స్ చేరడం విశేషం. ఆమె పెట్టిన పోస్టులు మెగా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఆమె చేసిన ఒక ఎమోషనల్ పోస్టు చర్చనీయాంశమైంది. తన భర్త కుటుంబ సభ్యులతో ఉన్న అనుబంధాన్ని ఎంతో హార్ట్ ఫుల్ గా వివరించారు. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి, నాగబాబు గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు అభిమానులను కదిలించాయి. వారితో కలిసి దిగిన ఫోటోలను షేర్ చేస్తూ, తన మనసులోని భావాలను పంచుకున్నారు అన్నా. "దాదాపు పదిహేనేళ్ల క్రితం ఈ కుటుంబంలోకి వచ్చినప్పుడు ఎలా కలిసిపోవాలో తెలియలేదు. ఎవరికేమని పిలవాలో కూడా అర్థం కాలేదు. అందుకే నా భర్తను అనుసరించి అన్నయ్య, చిన్న అన్నయ్య అని పిలవడం ప్రారంభించాను. మొదట అది మాట మాత్రమే. కానీ మెల్లగా అది నా మనసులోని భావంగా మారింది. నాకు సోదరుడు లేకపోయినా, జీవితం సైలెంట్ గా నాకు ఇద్దరిని ఇచ్చింది" అంటూ అన్నా తన పోస్టులో పేర్కొన్నారు ప్రస్తుతం అన్నా కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మెగా ఫ్యాన్స్ ఆమె వ్యాఖ్యలను అభినందిస్తూ, ఫ్యామిలీ వాల్యూస్ కు రిఫ్లెక్ట్ చేసేలా ఉన్నాయని కామెంట్లు చేస్తున్నారు. కాగా.. ఇన్‌స్టాగ్రామ్ లోకి వచ్చిన తర్వాత ఆమె చేసిన మొదటి పోస్టు సాధారణ పరిచయానికి చెందినదే. తన గురించి, తన ప్రయాణం గురించి వివరించారు.రెండో పోస్టులో మాత్రం పవన్ తో కలిసి ఉన్న ఫోటోను పంచుకోవడం ద్వారా మెగా



అభిమానులను ఆకట్టుకున్నారు. అలాగే తన బయోలో రష్యన్ హార్ట్, ఇండియన్ సోల్ అని పేర్కొనడం గమనార్హం. రష్యాలో జన్మించిన ఆమె, ఇండియన్ ఫ్యామిలీలోకి కోడలిగా వచ్చిన తర్వాత రెండు సంస్కృతులను ఫాలో అవుతూ జీవిస్తున్నానని వెల్లడించారు. ప్రేమ, కృతజ్ఞతతో జీవిస్తూ, ప్రతిరోజు కొత్త విషయాలు నేర్చుకుంటూ ముందుకు సాగుతున్నానని చెప్పారు. చాలా కాలంగా సోషల్ మీడియాలోకి రావాలని అనుకున్నానని, అయితే ఇప్పుడు సరైన సమయం అనిపించిందని తెలిపారు. మెగాస్టార్ ఆశీస్సులు, తన భర్త పవన్ కళ్యాణ్ మద్దతుతో కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నానని పేర్కొన్నారు. అయితే పవన్ సోషల్ మీడియాలో ఉన్నప్పటికీ అభిమానులతో ఎక్కువగా ఇంటరాక్ట్ అవ్వడం అరుదు. ఈ నేపథ్యంలో అన్నా ఎంట్రీ అభిమానులకు మరింత ఆనందం కలిగించిందని చెప్పాలి. ఆమె ద్వారా పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని విశేషాలు అభిమానులకు చేరుకునే అవకాశముందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఆమె అకౌంట్ కు ఫాలోవర్స్ స్పీడ్ గా పెరుగుతున్నారు. రాబోయే రోజుల్లో ఆమె మరింత యాక్టివ్ గా ఉంటారని, ఫాలోవర్ల సంఖ్య కూడా రికార్డు స్థాయిలో పెరిగే అవకాశముందని అంతా అంచనా వేస్తున్నారు. మొత్తంగా అన్నా సోషల్ మీడియా ఎంట్రీ మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని చెప్పవచ్చు.

# తెలుగు ప్రేక్షకుల్ని తప్పు దారి పట్టించారు!



దురంధర్, దురంధర్ 2 సక్సెస్ తర్వాత భారతీయ సినీపరిశ్రమల్లో రకరకాల డిబేట్లు ఊపిరాడనివ్వడం లేదు. దురంధర్ చిత్రంతో 1400కోట్లు అందుకుని.. దురంధర్- 2 తో 2000 కోట్లు అందుకోబోతున్న దర్శకనిర్మాత ఆదిత్యాధర్ ని ఉదాహరణగా చూపిస్తూ చాలా విశ్లేషణలు వెలువడుతున్నాయి. అయితే ఆదిత్యాధర్ -దురంధర్- తీయక ముందే దశాబ్దాల క్రితం ఆర్జీవీ -సత్య- తీసిన విషయాన్ని మరువకూడదు. శివ, సత్య, క్షణక్షణం ఇవన్నీ దురంధర్ తరహా కల్ట్ క్లాసిక్ లే. ఇప్పటిలా అప్పుడు శ్రుతిమించిన హింస, ఘోర రక్తపాతం లేదు కానీ ఆర్జీవీ టేకప్ చేసిన చాలా కథలు ఇంచుమించు మాఫియా, గూండాయిజం చుట్టూనే తిరిగాయి. అందుకే ఆర్జీవీ దురంధర్ సినిమా చూసిన తర్వాత తన సినిమా సత్యలోని కల్ట్‌కు ఎక్స్ టెన్షన్ అని ఫీలయ్యారు. ఆదిత్యాధర్ ని తన శిష్యుడి లాంటి వాడని కూడా భావించాడు. అతడిపై బోలెడంత అవిభాజ్యమైన ప్రేమను కురిపించారు. అంతేకాదు.. తెలుగు సినిమా రొటీన్ కమర్షియల్ మూస ఫార్ములాల నుంచి బయటకు రావడం లేదని, అందుకే దురంధర్ 2 ఎవరూ ఊహించనన్ని సంచలనాలు సృష్టిస్తుందని వర్మ అంచనా వేసారు. ఈ సినిమా 2000 కోట్ల క్లబ్ లో చేరుతుందని చెప్పిన మొదటి మొనగాడు ఆర్జీవీ. ఉస్తాద్ భగత్ సింగ్ ని మించి తెలుగు టెరిటరీలో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తోంది అంటే దీని అర్థం కల్ట్ ని మెచ్చుకున్నట్టు రొటీన్ మూస కమర్షియల్ సినిమాలను ఇక అంగీకరించరని రుజువు అయినట్టు. ఒకప్పటిలా పవన్ కల్యాణ్ సినిమా.. మహేష్ సినిమా అనే రూల్స్ ఏవీ లేవు. స్టార్లకు ఫ్యాన్ బేస్ ఉండొచ్చు.. అభిమాన బలం ఎంతైనా ఉండొచ్చు.. కానీ అది బాక్సాఫీస్ వద్ద పాన్ ఇండియా సక్సెస్‌ని ఇవ్వలేదు. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించినప్పుడు మాత్రమే పాన్ ఇండియాలో దూసుకెళ్లడం సాధ్యమని నిరూపణ అవుతోంది. ఏది ఏమైనా దురంధర్ 2 విషయంలో ఆర్జీవీ అంచనా తప్పలేదు. అతడి అంచనా ప్రకారం.. ఈ సినిమా 1000 కోట్ల క్లబ్ ను అందుకుని 2000 కోట్ల క్లబ్ లో కూడా చేరుతుందని ట్రేడ్ ఇప్పటికే చెబుతోంది.

APTEL/RNI/2025/65981
పొలిటికల్ పవర్
సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక



# వినియోగదారులకు షాక్

## - పెట్రో, డీజిల్ ధరలు పెంచి నయారా

న్యూఢిల్లీ, మార్చి 26 : ప్రైవేటురంగ చమురు సంస్థ నయారా ఎనర్జీ వినియోగదారులకు షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేసింది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచింది. పెరిగిన ధరలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఆయా రాష్ట్రాలు విధించే వ్యాట్ ఆధారంగా ఈ పెంపు వర్తిస్తుంది. కొన్ని రాష్ట్రాల్లో ఈ పెంపు గరిష్ఠంగా రూ.5.30 వరకు ఉంటుంది. దేశవ్యాప్తంగా లక్షకు పైగా పెట్రోల్ పంపులు ఉండగా.. రష్యా చమురు సంస్థ అయిన రాస్‌నెఫ్ట్‌కు చెందిన నయారా ఎనర్జీ 6,967 పెట్రోల్ పంపులను ఆపరేట్ చేస్తోంది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలను సవరించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరో ప్రముఖ ప్రైవేటురంగ చమురు సంస్థ రిలయన్స్-బీపీ మాత్రం పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు. దేశవ్యాప్తంగా 2,185 ఔట్‌లెట్లను జియో-బీపీ నిర్వహిస్తోంది. సుమారు 90 శాతం మార్కెట్ వాటా కలిగిన ప్రభుత్వరంగ చమురు కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ మాత్రం సాధారణ పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు. ప్రీమియం పెట్రోల్ ధరను మాత్రం రూ.2.30 మేరకు ఇటీవల సవరించాయి. ఇండస్ట్రియల్ డీజిల్‌ను లీటరుకు రూ.22 చొప్పున పెంచాయి.

# ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సేవలు

- స్వీయ ఆదాయ వనరులు పెంచుకోవాలి
- స్టేషన్ల వద్దకు ఆర్టీసీ సర్వీసులు పొడిగించాలి
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

(పొలిటికల్ పవర్)

హైదరాబాద్,మార్చి26 : హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఎంఎంటీఎస్‌లో ఏటికేడు ప్రయాణికుల తగ్గుముఖంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎంఎంటీఎస్ సర్వీసులపై శాసనమండలి హాల్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య పెంచడంతో పాటు క్రమంతప్పకుండా సమయ పాలన పాటిస్తూ సర్వీసులు నడపాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్దకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, స్టేషన్లు లోపలికి ఉన్నందున అక్కడకు రాకపోకలు సాగించేందుకు వీలుగా మినీ బస్సులు నడిపే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. మెరుగైన వసతులు ఉన్నప్పుడే ప్రయాణికులు ఎంఎంటీఎస్ వైపు మొగ్గు చూపుతారని సీఎం తెలిపారు. స్వీయ ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రయత్నించాలని అధికారులకు సీఎం సూచించారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంపుతో పాటు ప్రయాణికుల సంఖ్య పెంపు.. వసతులు మెరుగుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఎంఏయూడీ స్పెషల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఆర్ అండ్ బీ వికాస్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హెచ్‌యూఎంటీఏ ఎండీ జీవన్ బాబు, దక్షిణ మధ్య రైల్వే డీసీఎం చరణ్ నాయక్ పాల్గొన్నారు.

# కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ పెరగాలి

మొదటిపేజీ తరువాయి

సీఎస్ఆర్ ఫండ్స్ వేరే చోట ఖర్చు పెడతానంటే ఎలా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటి వరకు వచ్చిన సీఎస్ ఆర్ ఫండ్స్ మెరుగు గా లేవని అన్నారు. రాష్ట్రానికి మరిన్ని సీఎస్ఆర్ ఫండ్స్ రావాల్సిన అవసరం ఉందన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్ మరిన్ని తెలంగాణ లో ఖర్చు పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సీఎస్ ఆర్ ఫండ్స్ ఎక్కువ ఖర్చు చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం తరపున సత్కరించాలన్నారు. సీఎస్ ఆర్ ఫండ్స్ కోసం వెబ్సైట్ ఏర్పాటు చేయాలి..సీఎస్ఆర్ ఫండ్స్ ను పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి..ఇతర రాష్ట్రాల్లో సీఎస్ఆర్ ఫండ్స్ కోసం అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న సంస్థలు కనీసం 50 శాతం సీఎస్ఆర్ ఫండ్స్ కచ్చితం గా ఇక్కడే ఖర్చు పెట్టాలని, సీఎస్ఆర్ ఫండ్స్ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,స్పెషల్ సీఎస్ సబ్యసాచి ఘోష్, సిఎంఓ ముఖ్యకార్యదర్శి శేషాద్రి,సిఎంఓ ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి,సిఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్ ,ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# దావోస్ పర్యటనలో రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. రాష్ట్రానికి రూ. 2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని అన్నారు. అసెంబ్లీలో దావోస్ పెట్టుబడులపై శ్రీధర్ బాబు మాట్లాడారు. పెట్టుబడులతో 68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు వస్తాయని, 2024 దావోస్ లో 18 ఎంఓయూలు.. రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలియజేశారు. రూ.81,800 కోట్ల పెట్టుబడులతో 6 కంపెనీలకు భూముల కేటాయింపు జరిగిందని, భూముల కేటాయింపుతో ప్రభుత్వానికి రూ.1,540 కోట్ల ఆదాయం కేటాయించామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మరో 3 కంపెనీలకు రూ.30 వేల కోట్ల పెట్టుబడుల కోసం భూముల గుర్తింపు చర్యలు చేశామని, నిజామాబాద్ ఐటీ టవర్ లో 11 కంపెనీలు కార్యకలాపాలు జరిగాయని అన్నారు. నిజామాబాద్ లో 681 సీట్ల సామర్థ్యంతో ఐటి టవర్ నిర్మించామని, నిజామాబాద్ ఐటీ టవర్ లో ప్రస్తుతం 276 మంది ఉద్యోగాలు పనిచేస్తున్నారని అన్నారు. పెట్టుబడుల ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని, పరిశ్రమల ఏర్పాటు వల్ల రాష్ట్రానికి బహుళ ప్రయోజనాలు, ఉపాధి లభిస్తుందని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో పురుగుల భోజనం

## ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షల జరిమానా విధింపు

(పొలిటికల్ పవర్)

న్యూఢిల్లీ,మార్చి26 : వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడికి చేదు అనుభవం ఎదురైంది. అతడికి అందించిన భోజనంలో పురుగులు కనిపించాయి. దీంతో రైల్వే శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షల జరిమానా విధించింది. పట్నా-టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించిన రితేష్ కుమార్ అనే ప్రయాణికుడికి ఈ అనుభవం ఎదురైంది .రితేష్ కుమార్ మార్చి 15వ తేదీన పట్నా-టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించారు. ఆ సమయంలో రితేష్‌కు అందించిన భోజనంలోని పెరుగులో పురుగులు కనిపించాయి. దీంతో షాకైన రితేష్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. రైల్వే సిబ్బంది కూడా ఆ భోజనాన్ని పరిశీలించారు. ఈ మొత్తం తతంగాన్ని రితేష్ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. వీడియోపై రైల్వే మంత్రిత్వ శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షలు జరిమానా విధిస్తున్నట్టు తెలిపింది. అలాగే ఆ రైల్లో కేటరింగ్ చేసిన ఫుడ్ సర్వీస్ ప్రొవైడర్‌కు రూ.50 లక్షల జరిమానా విధించడంతో పాటు అతడి కాంట్రాక్టును కూడా రద్దు చేసింది.

# జిఎస్‌టి సవరణ బిల్లుకు సభ ఆమోదం

## అధికారుల హోదాల పునర్వ్యవస్థీకరించిన ప్రభుత్వం

(పొలిటికల్ పవర్)

హైదరాబాద్,మార్చి26 : తెలంగాణ శాసనసభలో వస్తు సేవల పన్ను జిఎస్‌టి చట్ట సవరణ బిల్లుకు ఆమోదం లభించింది. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లుపై విస్తృత చర్చ జరిగిన అనంతరం, సభ ఏకగ్రీవంగా దీనిని ఆమోదించింది. ప్రధానంగా పన్నుల విభాగంలోని ఉన్నతాధికారుల హోదాలను పునర్వ్యవస్థీకరించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ మార్పులను తీసుకువచ్చింది. ప్రస్తుతం ఉన్న 'సేల్స్ టాక్స్ కమిషనర్' పోస్టు పేరును ఇకపై 'చీఫ్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్'గా మార్చారు. అలాగే.. అదనపు కమిషనర్ (గ్రేడ్-1) హోదాను 'స్టేట్ టాక్స్ కమిషనర్'గా మారుస్తూ చట్ట సవరణ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలలోని ఉన్నతాధికారుల హోదాలతో తెలంగాణ అధికారుల హోదాలను సమన్వయం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఈ మార్పుల వల్ల రాష్ట్రానికి ఎలాంటి ఆర్థిక భారం గానీ, నష్టం గానీ ఉండదని స్పష్టం చేశారు. కేవలం పరిపాలనాపరమైన సౌలభ్యం, మెరుగైన కమ్యూనికేషన్ , సమన్వయం కోసమే ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అధికారుల హోదాల్లో మార్పులు చేయడం ద్వారా జీఎస్టీ అమలులో ఎదురయ్యే టెక్నాలజీ పరమైన ఇబ్బందులను అధిగమించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రి వివరణతో సంతృప్తి చెందిన సభ, చివరగా బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# నేడు శ్రీరామనవమి వేడుక

- నగరంలో శోభాయాత్రకు భారీగా ఏర్పాట్లు
- యాత్ర మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు

(పొలిటికల్ పవర్)

హైదరాబాద్,మార్చి26 : శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా హైదరాబాద్ నగరంలో శుక్రవారం ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. సీతారాంబాగ్ దేవాలయం నుంచి కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల వరకు శోభాయాత్ర జరగనుంది. ఈ మార్గంలో వాహనాలకు అనుమతి ఉండదు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లోకి మళ్లించనున్నారు. సీతారాంబాగ్, బోయిగూడ కమాన్ నుంచి మల్లేపల్లి ఎక్స్ రోడ్స్ వైపు ట్రాఫిక్ మళ్లించనున్నారు. మంగళ్‌హాట్, గాంధీ విగ్రహం, పురానాపూల్, జుమేరాత్ బజార్ నుంచి వచ్చే వాహనాలను టక్కర్‌వాడీ జంక్షన్ వైపు డైవర్ట్ చేయనున్నారు. ఎంజే బ్రిడ్జ్, బేగంబజార్, అఫ్జల్‌గంజ్, సిటీ కాలేజీ వైపు వెళ్లే వాహనాలను జుమేరాత్ బజార్ మీదుగా మళ్లించనున్నారు. అబిడ్స్ జీపీఓ, సుల్తాన్ బజార్, కోఠి, అబిడ్స్ ప్రధాన రోడ్ల వద్ద ట్రాఫిక్‌ను నిలిపివేయనున్నారు. బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ రద్దీగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేందుకు హైదరాబాద్ పోలీసులు సిద్ధమవుతున్నారు. సీతారాంబాగ్ టెంపుల్ నుంచి సుల్తాన్‌బజార్ వరకు జరిగే ఈ శోభాయాత్ర మార్గంలో వాహనాలకు మళ్లింపులు అమలు చేస్తారు.



ప్రత్యేకంగా బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంది. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. శ్రీరామనవమి శోభాయాత్రను అత్యంత వైభవంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సర్వం సిద్ధమయ్యారు. 2010లో ప్రారంభమైన ఈ యాత్ర అతి తక్కువ కాలంలోనే దేశవ్యాప్త గుర్తింపు పొందిందని, సీతారాం బాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే ఈ వేడుకను భక్తులు క్రమశిక్షణతో జరుపుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కోరారు.

# చిన్నారులకు నాణ్యమైన విద్య.. పోషకాహారం

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. ముఖ్యమంత్రి తో ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్ గురువారం భేటీ అయ్యారు. రాష్ట్ర శాసనమండలి హాల్‌లో గురువారం జరిగిన సమావేశంలో పలు అంశాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 0-10 ఏళ్లలోపు పిల్లల్లో పోషకాహారం లోపం.. విద్యాభ్యాసన స్థాయి సామర్థ్యలోపాలకు సంబంధించి పలు నివేదికలను కార్తీక్ మురళీధరన్ సీఎం దృష్టిక తీసుకువచ్చారు. చిన్న వయస్సులో పోషకాహారం లోపంతో భవిష్యత్‌లో తలెత్తే ఆరోగ్య సమస్యలు.. ప్రాథమిక స్థాయిలో సరైన బోధన లభించకపోతే విద్యార్థి భావి జీవితంలో పడే మానసిక వేదనను ఆయన తెలియజేశారు. వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన అంశాలను ఆయన సీఎంకు సూచించారు. ఆయా అంశాలపై తాము ఇప్పటికే ప్రత్యేక శ్రద్ధ పెట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం పెట్టేందుకు బ్జడెట్ లో కేటాయింపులు చేసినట్లు వివరించారు. అంగన్‌వాడీల్లో కార్యకర్తలు, ఆయాలతో పాటు పోషకాహారం అందజేసేందుకు అదనంగా మరొకరిని నియమించాలని కార్తీక్ మురళీధరన్ సూచించారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు పోషకాహారం అందజేసేందుకు పోషణ సఖి పేరుతో మరొకరిని నియమించేందుకు అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు. కార్తీక్ మురళీధరన్ సూచించే అంశాలను కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి (క్యూర్) పరిధిలోని 29 స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం అధికారులకు సూచించారు. కార్తీక్ మురళీధరన్‌తో సమన్వయం చేసుకొని ఈ అంశంపై ప్రత్యేక నివేదిక రూపొందించి సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్, సెర్ప్ సీఈవో దివ్య, డిప్యూటీ సీఎం కార్యదర్శి కృష్ణభాస్కర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రుతి ఓజా, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

మొదటిపేజీ తరువాయి

ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

# నిలకడగా సోనియా ఆరోగ్యం

మొదటిపేజీ తరువాయి

పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలోనే సోనియా ఆరోగ్యానికి సంబంధించి గంగారాం ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ విజయ్ స్వరూప్ గురువారం హెల్త్ బులిటిన్ విడుదల చేశారు. సోనియా ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిపారు. చికిత్సకు సోనియా ఆరోగ్యం సహకరిస్తోందని వెల్లడించారు. ఆమెకు సీనియర్ డాక్టర్ల బృందం చికిత్స అందిస్తోందని, ఇంకా పర్యవేక్షణ అవసరం ఉందని తెలిపారు. కాగా, డాక్టర్లు సిస్టమేటిక్ ఇన్‌ఫెక్షన్‌ను నయం చేయడానికి సోనియాకు యాంటీ బయాటిక్స్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మరికొన్ని రోజులు ఆమెను ఆస్పత్రిలోనే ఉంచి చికిత్స అందించే అవకాశం ఉంది.

# ఆరోగ్యశ్రీపై అబద్దాలు చెప్పే ప్రయత్నం

మొదటిపేజీ తరువాయి

చేస్తున్నామని చెబుతోంది. జనాభా పెరుగుదల, వైద్య ఖర్చుల పెరుగుదల దృష్ట్యా ఈ పెంపు సహజం, ఇందులో కాంగ్రెస్ కొత్తగా సాధించిన ఘనతేమీ లేదు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, పనులు చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ ఆస్పత్రులన్నీ పూర్తై ప్రజలకు మెరుగైన సేవలు అందేవి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చింది' అని అన్నారు.

# బాలకృష్ణకు అరుదైన గౌరవం

మొదటిపేజీ తరువాయి

పౌరాణిక పాత్రల్లో తండ్రికి తగ్గ తనయుడిగా మెప్పించడమే కాకుండా, మాస్ ఎంటర్‌టైనర్లతో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడం ఆయనకే చెల్లింది. మార్చి 25న జరిగిన ఈ వేడుకలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా చేతుల మీదుగా బాలయ్య ఈ అవార్డును అందుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'భగవంత్ కేసరి' 71వజాతీయ చలనచిత్ర పురస్కారాలలో 'ఉత్తమ తెలుగు చిత్రం' గా నిలిచి సంచలనం సృష్టించింది. కళారంగానికి బాలకృష్ణ చేసిన విశేష కృషిని గుర్తిస్తూ 2025లో భారత ప్రభుత్వం దేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారం'పద్మభూషణ్'తో గౌరవించింది. నటుడిగానే కాకుండా సేవా కార్యక్రమాలతో (బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి), రాజకీయ నాయకుడిగా కూడా బాలకృష్ణ తనదైన ముద్ర వేశారు.

# బస్సు ప్రమాద ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి

ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ సీఎస్ సాయిప్రసాద్‌తో ఆయన మాట్లాడారు. ప్రమాదం గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్సు ప్రమాదంపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని, ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం వద్ద తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 13 మంది సజీవ దహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, ÷ర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# భద్రాచలం అభివృద్ధికి మొత్తం రూ.586 కోట్ల నిధులు

మొదటిపేజీ తరువాయి

శ్రీసీతారామచంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని తెలిపారు. అందుకు శుక్రవారం భద్రాచలానికి సీఎం రేవంత్ వస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల తరఫున ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దేవాలయం అధికారులు, సిబ్బందికి మంత్రి తుమ్మల దిశా నిర్దేశర చేశారు.


# నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

మొదటిపేజీ తరువాయి

పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభంపై కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు, గ్యాస్‌పై విపరీతంగా వదంతులు వ్యాపిస్తున్నాయి. మధ్యప్రాచ్యం యుద్ధం కొనసాగితే.. ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై మోడీ దిశానిర్దేశర చేయనున్నారు. గత నెల 28 నుంచి పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా లీ ఖమేనీ హతమయ్యాడు. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని ఇంధన, గ్యాస్ క్షేత్రాలపై క్షిపణులతో విరుచుకుపడింది. అంతేకాకుండా హార్ముజ్ జలసంధిని కూడా మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఇప్పటికే ఆయా దేశాల్లో అత్యవసర పరిస్థితులు అమలు అవుతున్నాయి. అలాగే భారత్‌లో కూడా కరోనా కాలం నాటి లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయంటూ పుకార్లు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. .

# చల్లపల్లిలో భారీ అగ్ని ప్రమాదం

**-రెండు ఉడ్ కార్వింగ్ మిషన్లు దగ్ధం -డిజైన్లు చెక్కిన, చెక్కేందుకు ఉంచిన తలుపులు, కలప దగ్ధం -రూ.10లక్షలకు పైగా ఆస్థినష్టం**



చల్లపల్లి , : చల్లపల్లిలో బుధవారం రాత్రి జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో ఉడ్ కార్వింగ్ చేసే రెండు సిఎన్ సి యంత్రాలు దగ్ధమయ్యాయి. ప్రధాన సింహద్వారాలకు బిగించే టేకు తలుపులు, ఇతర కలప సైతం అగ్నికి ఆహుతికాగా రూ.10లక్షలకు పైగా నష్టంవాటిల్లింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తే, చల్లపల్లి శివారు మేకలడొంకలోని శ్రీసాయి టింబర్ డిపో అండ్ ఉడ్ వర్క్స్ షాపులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మోపిదేవి గ్రామానికి చెందిన అద్దంకి సత్యనారాయణ కార్వింగ్ వర్క్ యంత్రం ద్వారా కలపపై చెక్కుడు పని షాపులో రెండు సిఎన్సీ యంత్రాలతో పనులు చేస్తుంటారు. పనులు ఒత్తిడిగా ఉండటంతో భోజనం చేసి వచ్చి మళ్లీ పనులు చేసుకోవాలని రాత్రి ఎనిమిదిన్నర సమయంలో ఇంటికివెళ్లాడు. కంప్యూటర్లో డిజైన్ ను సెట్ చేసి మిషన్ పై చెక్కలు బిగించటంతో కార్వింగ్ పని జరుగుతోంది. భోజనం చేసి తిరిగి గంట వ్యవధిలో షాపువద్దకు వచ్చేసరికి అగ్నిప్రమాదం సంభవించి మంటలు వస్తుండటం చూసి సత్యనారాయణ ఆందోళనకు గురయ్యారు. సమాచారాన్ని టింబర్ డిపోలో పనిచేసేవారికి, స్నేహితులకు తెలియచేసి సహాయక చర్యలు చేపట్టారు. అప్పటికే షెడ్డులో పొగలు కమ్ముకుని మంటలు వస్తుండటంతో లోపలికి వెళ్లేందుకు వీలులేకపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు సైతం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అందరూ కలిసి మంటలను అదుపుచేసేందుకు ప్రయత్నిం చి లోపల మంటలబారిన పడిన తలుపులు, కలపను బయట పడేశారు. మంటల ధాటికి సిఎన్ సి యంత్రాలకు ఉన్న వైరింగ్ కాలిపోగా, చెక్కలు బిగించేందుకు ఉండే అల్యూమినియం ఛానల్ కరిగిపోయింది. మోటార్, డ్రైవర్స్, కంప్యూటర్లు కాలిపోయాయి. అవనిగడ్డ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వటంతో ఫైరింజన్ తో వచ్చిన అగ్నిమాపక అధికారులు మంటలను పూర్తిగా అదుపుచేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. ప్రమాదనష్టం రూ.10లక్షలకుపైగా ఉంటుందని అంచనావేశారు. ప్రమాదంలో తలుపులు, ఫర్నీచర్లకు సంబంధించిన కలప దగ్ధమవటంతో ఆయా యజమానులకు మళ్లీ కలప సిద్ధంచేసి తలుపులు తయారుచేసి ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. పని పూర్తయి బిగించేందుకు సిద్ధంగా ఉన్న తలుపులు, డిజైన్ చెక్కలు సైతం దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంతో కార్వింగ్ వర్క్ చేసే సత్యనారాయణ కోలుకోలేని నష్టానికిగురికాగా, మళ్లీ ఎప్పుడు పనులు చేయగల్గుతారో చెప్పలేని పరిస్థితి నెలకొంది. సిఎన్ సి యంత్రాలు కొత్తవి ఏర్పాటుచేసుకోవాల్సిందేనని చెబుతున్నారు.

# కూటమి పాలనలో విద్యార్థుల బంగారు భవితకు నిలయాలుగా అంబేద్కర్ గురుకులాలు

**- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంబేద్కర్ గురుకులాల్లో విద్య బోధనా, మెరుగైన సౌకర్యాలు**
**- విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ**
**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**
**- అంబేద్కర్ గురుకులాల్లో 5వ తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల చేసిన మంత్రి డా.స్వామి**

అమరావతి, మార్చి 26 : డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 5వ తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశ పరీక్ష ఫలితాలు గురువారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విడుదల చేశారు. 2026 – 27 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలో ఖాళీగా ఉన్న 15,020 సీట్లు, జూనియర్ ఇంటర్ లో 13,840 సీట్లకు 01.03.2026 ప్రవేశ పరీక్ష నిర్వహించారు. వీటితో పాటు 6,7,8,9,10 తరగతుల్లో ఖాళీలకు 08.03.2026 వ తేదీన పరీక్ష నిర్వహించారు. 5 తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశాల కోసం మొత్తం 1,15,313 విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 1,01,799 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. గురువారం విడుదల చేసిన ఫలితాల్లో వీరిలో 88.27 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫలితాల విడుదల చేసిన అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ..అడ్మిషన్లకు పెద్ద మొత్తంలో దరఖాస్తులు రావడం అంబేద్కర్ గురుకులాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకున్న నమ్మకం, విశ్వాసానికి నిదర్శనం.



















